ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి





# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY








శుక్రవారం 28-03-2025 సంపుటి: 27 సంచిక: 7 | Friday 28-03-2025 Vol.No 27 Issue No .7 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA www.visionandhra.in


# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఎపి విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీ తీర్మానంలో సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి27 : డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల


మిగతా 2లో..

పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడ దన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా

# ఓలా,ఉబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

- చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
- త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి27 : ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న


మిగతా 2లో..

సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడిం

# బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

- తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ


మిగతా 2లో..

న్యూఢిల్లీ,మార్చి27: బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు

# ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

- కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లు
- వెల్లడించిన కాగ్ నివేదిక ...
- అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

హైదరాబాద్,మార్చి27 : తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్లు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్లు కాగ్ పేర్కొంది. గత ఏడాది


మిగతా 2లో..

కాలంలో 200 శాతం ఎఞ పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్లు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి


మిగతా 2లో..

# సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

- హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన

హైదరాబాద్,మార్చి27 : హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తే

# విద్యార్థులకు శుభవార్త

- స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల
- దరఖాస్తు గడువు మరోసారి పొడిగింపు

హైదరాబాద్,మార్చి27 : తెలంగాణలోని విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. స్కాలర్ షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరో సారి పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ,


మిగతా 2లో..

బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 31 వరకు

# రాష్ట్రంలో లోపించిన శాంతిభద్రతలు

- న్యాయవ్యవస్థను కించపర్చేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు : పాడికౌశిక్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి27 : రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, ఎప్పుడు ఎక్కడ ఏదోఒకటి జరుగుతుందని వీటిని అదుపు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం చెందిందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి న్యాయవ్యవస్థను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తనపై కోపం ఉంటే తన నియోజకవర్గ రైతులను


మిగతా 2లో..

వేధించొద్దన్నాని సూచించారు. కేసీఆర్ పాలనతో ప్రతి ఎకరాకు నీరు అందిందని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు.

# మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

- ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు
- ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్


మిగతా 2లో..

అమరావతి, మార్చి27 : తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది.

# వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

- తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం

చెన్నై,మార్చి27 : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశం


మిగతా 2లో..

తోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ-వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల

# వందశాతం రుణామాఫీ నిరూపిస్తారా?


- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది
- బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

హైదరాబాద్,మార్చి27: కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరూపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ


మిగతా 2లో..

సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్ప లేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని

# మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జర్మన్ పారిశ్రామిక వేత్త స్టీఫెన్


మిగతా 2లో..

హైదరాబాదు మార్చి 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి):తాటి, ఈత చెట్ల నుండి వచ్చే కల్లుతో వైన్ & ఆరక్ తదితర అనుబంధ పదార్థాలు తయారు చేసే పరిశ్రమను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ

# అవయవదానానికి ప్రత్యేక విమానం ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేష్



మిగతా 2లో..

అమరావతి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సకాలంలో స్పందించడంతో వైద్యులు ఒకరి అవయవ దానం, మరొకరికి ప్రాణదానం చేయనున్నారు. సొంత ఖర్చులతో గుండె తరలింపునకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రీన్ ఛానల్‌కు మార్గం సుగమం చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఆయా కుటుంబ సభ్యులు, రమేష్ హాస్పటల్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు రమేష్ హాస్పిటల్స్

# 2027 నాటికి పోలవరం పూర్తి

- నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం
- ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు
- కూటమి అధికారంలోకి వచ్చాక 829 కోట్లు జమ
- పోలవరం నిర్వసితులతో సిఎం చంద్రబాబు
- పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక



ఏలూరు,మార్చి27 : ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన


మిగతా 2లో..

నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సిఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న

మొదటిపేజీ తరువాయి...

# డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభజన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన పక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు– చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఓలా, ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

మొదటిపేజీ తరువాయి...

చారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ–లాట్ ఫారమ్ అందుబాటు–లోకి తీసుకొస్తున్నట్లు– ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు–లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ–లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు– సర్వీస్ ప్రొవైడ్లంల్గన ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ– ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ– మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు– బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే దిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా దిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు–కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

# ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

వచ్చిన గ్రాంట్లు రూ. 9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023–24లో రెవెన్యూ మిగులు రూ. 779 కోట్లని, లోటు– రూ49,977 కోట్లని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023–24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ. 9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023–24లో రెవెన్యూ మిగులు రూ. 779 కోట్లని, లోటు– రూ49,977 కోట్లు–ని స్పష్టం చేసింది. 2023–24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ. 76,776 కోట్లు–చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022–24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ. 53,144 కోట్లు–గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ. 1,11,477 కోట్లు–గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
www.scr.indianrailways.gov.in

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నం.ఇ C/E.29/Elec/M/SC/38/REV/OEW/OT/2024-25, తేది: 26-03-2025

దిగువ ఇవ్వబడిన పని కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు 15-04-2025న 15.00 గం.ల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

ఇ-టెండరు నం.: ఇటెండరు నం. C/E.29/Elec/M/SC/38/REV/OEW/OT/2024-25 ఇటెండరు నం. E-M-SC-38-OT-2024-25 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ -ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ - షెడ్యూలు A-SC డివిజన్-అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ కోసం UPS రీప్లేస్‌మెంట్ మరియు ఎసెన్షియల్ ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ అప్ కీపింగ్ కొరకు విద్యుత్ ఏర్పాట్లు. షెడ్యూలు B-విద్యుత్ సరఫరా ఏర్పాట్ల సామర్థ్యాన్ని పెంపొందించుటకు RDM-MAGH సెక్షన్ మరియు DKJ-MUGR సెక్షన్‌లలో సర్వీసు భవనములు/కాలనీలు మొదలగువాటిని కవర్ చేస్తూ OH లైన్స్ నుండి UG కేబుల్స్ మార్పు. టెండరు విలువ : రూ. 3,82,23,630/-, బయానా: రూ. 3,41,100.00/-, CTF: రూ. 0.00, పూర్తిచేయు కాలం: 6 నెలలు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మెయింటెనెన్స్, సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండర్ నోటీస్ నం.ఇ C/E.29/Elec/M/SC/39/REV/OT/2024-25, తేది: 26-03-2025

దిగువ ఇవ్వబడిన పని కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు 16-04-2025న 15.00 గం.ల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

ఇ-టెండరు నం.: ఇటెండరు నం. C/E.29/Elec/M/SC/39/REV/OT/2024-25 ఇటెండరు నం. E-M-SC-39-OT-2024-25 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్-ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్ - Sr.DEN/Central/SC, Sr.DEN/North/SC, Sr.DEN/South/SC, Sr.DEN/West/SC మరియు Sr.DEN/Co-ord/SC సెక్షన్‌లకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లతో పాటు మినరల్ వాటర్ కమిటీ-2024 ప్రకారం నీటి సరఫరా ఏర్పాట్లకు అభివృద్ధి పనులు. టెండరు విలువ : రూ. 2,02,68,130.34/-, బయానా: రూ. 2,51,400.00/-, CTF: రూ. 0.00, పూర్తిచేయు కాలం: 3 నెలలు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మెయింటెనెన్స్, సికింద్రాబాద్

టెండర్ నం. GTL-EM-45-2024-25 తేది: 25-03-2025

భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / మెయింటెనెన్స్/గుంతకల్ వారు దిగువ పనుల కోసం ఇ-టెండర్లు కోరుచున్నారు.

ఇ-టెండరు నం.: GTL-EM-45-2024-25 పని పేరు: గుంతకల్ డివిజన్ - ధర్మవరం స్టేషన్ వద్ద నత్తర నీటి సదుపాయాలు మరియు కోర్ నీటి ఏర్పాట్ల స్థాయి పెంపుదల- విద్యుత్ ఏర్పాట్లు. ...

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ మెయింటెనెన్స్, గుంతకల్

ఓపెన్ టెండర్ నోటీస్ నం. B-E.29-TRD-TNDR-27-24-25 తేది: 26-03-2025

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TrD, విజయవాడ

ఓపెన్ టెండర్ నోటీస్ నం. B-E.29-TRD-TNDR-28-24-25 తేది: 26-03-2025

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TrD, విజయవాడ

A0393

www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం–బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగష్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ–లుగా ఉన్న హిందువులపై 2,374కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

## సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఽంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు.

# రాష్ట్రంలో లోపించిన శాంతిభద్రతలు

రాష్ట్రంలో చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తలేరని వెల్లడించారు. తన ఇంటిపైన దాడి చేసిన వారిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఏడు నెలలైనా ఒక్కరి మీద కూడా యాక్షన్ తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నిర్లక్ష్యం వహించిన పోలీసు ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. హత్యామత్నం కేసు నమోదు చేసినా ఇంత వరకు అరెస్టు చేయలేదని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్తే తనపైనే కేసు పెడతా అని డీసీపీ బెదిరించారని చెప్పారు. సభలో తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతున్నదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మైత్రీ బంధం సభ సాక్షిగా మరోసారి బయటపడిందని చెప్పారు. కేంద్రం అనుమతులతో కట్టిన ప్రాజెక్టులపై బీజేపీ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తీరు సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మండిపడ్డారు. భట్టి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ. 500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు – నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ–ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. –కై–మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ–ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ–ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట– విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు.

# 2027 నాటికి పోలవరం పూర్తి

మొదటిపేజీ తరువాయి...

సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు– జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాందని తెలిపారు.. 400 కోట్లతో దయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని.. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభన చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు.

# విద్యార్థులకు శుభవార్త

అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి దరఖాస్తు ప్రక్రియ గడువు మార్చి 31తో ముగియనుంది. అయితే మరో మూడునెలలపాటు పొడిగించింది. ఇప్పటికే డిసెంబరు 31తో ముగియాల్సిన గడువును తర్వాత జనవరి 31 వరకు, ఆ తదుపరి మార్చి 31కి వరకు మరోసారి పొడిగించింది. తాజాగా మరోసారి అవకాశం కల్పించింది. కొన్ని ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాలు ఆలస్యం కాగా, ఆయా ప్రవేశాల సమాచారం ప్రభుత్వానికి రావడంలో ఆలస్యమైంది. దీంతో అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కొత్తగా కోర్సుల్లో చేరిన విద్యార్థులు దాదాపు 5 లక్షల మందికిపైగా ఉంటారని అంచనా. ఇప్పటికి 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మే 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2024–25 విద్యాసంవత్సరానికి 11,88,120 మంది విద్యార్థులకు గాను 10,34,074 మంది దరఖాస్తు చేశారు. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ ప్రవేశాలు ఇంకా పూర్తికానందున విద్యార్థుల వివరాలను కాళోజీ వర్సిటీ ఎస్సీ సంక్షేమశాఖకు ఇవ్వలేదు. వివరాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు దరఖాస్తు చేయడానికి వీల్లేకుండా పోయింది.

# వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు–లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

# అవయవదానానికి ప్రత్యేక విమానం ఏర్పాటు

లో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ బ్రెయిన్ డెడ్ అయ్యారు. జీవచ్ఛవంలా మారిన తమ ఇంటి వెలుగు సుష్మ మరణం సజీవం చేయడానికి కుటుంబ సభ్యులు నిర్ణయిం చుకున్నారు. ఆమె అవయవదానానికి అంగీకరించారు. వెంటనే రమేష్ హాస్పిటల్స్ గుంటూరు వైద్యులు ఆగమేఘాలపై అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం కల్పించాలని మంత్రి నారా లోకేష్ కు ఒక్క మెసేజ్ పంపారు. క్షణాల్లో స్పందించిన మంత్రి గుండె తరలింపునకు అవసరమైన ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడంతో పాటు, తిరుపతి ఆస్పత్రికి గుండె చేరేవరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో మాట్లాడారు. అసాధ్యం అనుకున్న పని ప్రత్యేక విమానం సొంత ఖర్చుతో మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేయడంతో సుసాధ్యం కావడంతో గుండె మార్పిడి విజయవంతం చేసేందుకు వైద్యులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేసుకున్నారు.

## మంత్రి పొన్నం, పీసీసీ చీఫ్ మహేష్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జర్మన్ పారిశ్రామిక వేత్త స్టీఫెన్

జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కలను కలిసారు. గతంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్ జానయ్య కాంబోడియా స్టడీ టూర్ వెళ్ళినపుడు అక్కడ ఈ పరిశ్రమ ఎంతో ఆర్థికంగా ఉపాధి కల్పిస్తుండడంతో తెలంగాణలో కూడా పరిశ్రమ ఏర్పాటుకు స్టీఫెన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీరి విజ్ఞప్తి మేరకు తెలంగాణలో కల్లు ఆధారిత పరిశ్రమల్లో భాగంగా తాటి ఈత చెట్ల నుండి వైన్ & ఆరక్ తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తామని జర్మన్ ప్రతినిధి స్టీఫెన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్?లతో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన స్టీఫెన్ ఈ పరిశ్రమ తెలంగాణాలో ఏర్పాటు చేయడం వల్ల గీత కార్మికులు వృత్తి పరమైన ఆర్థికాభివృద్ధిని పొందడమే కాకుండా, వాల్యూ అడిషన్, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన వివరించారు. తెలంగాణ కల్లు యూరప్ కి ఎగుమతి స్థానికంగా కల్లు దుకాణాల ఏర్పాటు, గీత కార్మికులకు కనీసం ఆదాయం పెంపుదల ఇతర రాష్ట్రాలు & ఇతర దేశాలకు మార్కెటింగ్ విస్తరణతో పాటు రీసెర్చ్ మరియు డెవలప్‌మెంట్ విభాగం ఏర్పాటు చేయడం, తాటి ఈత మొక్కలు త్వరగా పెరిగి అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల తయారుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి స్టీఫెన్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జర్మన్ ప్రతినిధి స్టీఫెన్, పారిశ్రామిక వేత్త రోహిత్ పాల్గొన్నారు.

# మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం

## వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతాంగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# వారాల్లోకెల్లా మొదలు ఆదివారము

**తిధుల్లోకెల్లా మొదలు పాడ్యమి**
**మాసంలో కెల్లా మొదలు చైత్రమాసము**
**సంవత్సరాల్లో కెల్లా మొదలు ప్రభావ సంవత్సరము**
**యుగాల్లో కెల్లా మొదలు కృతయుగము**
**పండుగలో కెల్లా మొదలు ఉగాది పండుగ**
**హిందూ నూతన సంవత్సరారంభం**
**-ఖగోళ, వైజ్ఞానిక విశ్లేషణ**
**తెలుగు కొత్త సంవత్సరం విశ్వా వసు సంవత్సరం**

భారతదేశంలో జరిగే ప్రతి పండుగ వెనుక ఎంతో విజ్ఞానం దాగి ఉంది ప్రతి పండుగ పర్యావరణానికి మరియు మనిషికి వచ్చే సమూల అనర్థాలను తొలగిస్తుంది .ఆరోగ్యన్ని ప్రసాదించేటువంటి అద్భుతమైన పండుగలు హిందూ సంస్కృతిలో ఎన్నో ఉన్నాయి. సాధారణంగా ప్రపంచం జనవరి 1వ తేదీని నూతన సంవత్సరంగా జరుపుకుంటుంది. కానీ, ఇది ప్రకృతిసిద్ధమైన కాలమానం ఆధారంగా నిర్ణయించబడినది కాదు. హిందూ సంప్రదాయ ప్రకారం, ఉగాదిను నూతన సంవత్సరం ప్రారంభంగా పరిగణిస్తారు.

ఖగోళ శాస్త్రం ప్రకారం ఉగాది ప్రాముఖ్యత

ఉగాది పండుగ చైత్ర శుద్ధ పాడ్యమి రోజున వస్తుంది. ఈ రోజున ఖగోళ శాస్త్రపరంగా గమనించదగిన కొన్ని ముఖ్యమైన మార్పులు జరుగుతాయి:

1. చంద్రుని కక్ష్య మార్పు: చంద్రుని కక్ష్యలో సమతుల్యత కలుగుతుంది, తద్వారా కొత్త మాసం ప్రారంభమవుతుంది.
2. సూర్యుడు భూమధ్య రేఖను దాటడం: ఇది భూమధ్య రేఖకు సంబంధించిన ఖగోళ మార్పుల కారణంగా కొత్త కాల చక్రాన్ని సూచిస్తుంది.
3. వాతావరణ మార్పులు: ఉగాది సమయానికి వాతావరణం వర్షాకాలం నుండి వేసవికాలానికి మారుతుంది. ఇది మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తుంది.

ఉగాది పచ్చడి – ఆరోగ్యశాస్త్ర సంబంధిత విశ్లేషణ

ఉగాది రోజున ప్రత్యేకంగా ఆరు రుచులు కలిగిన పచ్చడి తీసుకోవడం ఒక సంప్రదాయం. ఇది కేవలం ఆహారపు రుచుల కోసం మాత్రమే కాదు, దీనికి శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి.

ఈ పచ్చడిలో కలిసే పదార్థాలు మరియు వాటి ఆరోగ్య ప్రయోజనాలు:

1. తీపి (బెల్లం) – శరీరంలో హేమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరిచే గుణం కలిగి ఉంటుంది.
2. చేదు (వేప పువ్వు) – జీవక్రిమ నిరోధక లక్షణాలు కలిగి ఉండి, వైరస్లను నాశనం చేస్తుంది.
3. 3. కారం (మిర్చి) – శరీర తాపాన్ని నియంత్రించి, రక్త ప్రసరణ మెరుగుపరిచే గుణం కలిగి ఉంటుంది.
4. పులుపు (చింతపండు) – జీర్ణ వ్యవస్థ మెరుగుపరచి, ఆహారాన్ని సరిగ్గా మళ్లించడానికి సహాయపడుతుంది.
5. వగరు (మామిడి కొత్త) – జీర్ణాశయాన్ని ఉత్తేజపరచి, విటమిన్ సి సమృద్ధిగా అందిస్తుంది.
6. ఉప్పు – శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుతుంది.

ఈ ఆరు రుచులను సమతుల్యంగా తీసుకోవడం ద్వారా శరీరానికి రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా వేసవి తాపాన్ని తట్టుకోవడానికి శరీరాన్ని సిద్ధం చేయడంలో ఇది సహాయపడుతుంది.

పండుగల వెనుక ఉన్న వైజ్ఞానికత

భారతదేశంలో జరుపుకునే ప్రతి పండుగ వెనుక వైజ్ఞానిక కారణాలు ఉంటాయి. అవి పర్యావరణాన్ని రక్షించడానికి, ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి, సమాజ శ్రేయస్సు కోసం రూపొందించబడ్డాయి.

ఉగాది పండుగ సందర్భంలో: కొత్త సంవత్సరం ప్రారంభాన్ని ఖగోళ మార్పుల ఆధారంగా నిర్ణయించారు. ఆరోగ్య రహస్యంగా పచ్చడి ద్వారా రోగనిరోధక శక్తిని పెంచడం చేపట్టారు. కాల మార్పులను అధిగమించేందుకు స్వాభావికమైన ఆహారపద్ధతులు ప్రవేశపెట్టారు. హిందూ కాలమానం ప్రకారం నూతన సంవత్సర ప్రారంభం ఉగాది. ఇది ఖగోళ శాస్త్రపరంగా విశ్వసనీయమైనది. ఉగాది పచ్చడి వినియోగం ఆరోగ్యానికి ప్రయోజనకరమైనది. ప్రతి భారతీయ పండుగకు శాస్త్రీయ ప్రాముఖ్యత ఉంది. మన పండుగలను శాస్త్రీయ దృక్కోణంలో అవగాహన చేసుకుని వాటిని ఆచరిస్తే ఆరోగ్యంగా జీవించగలుగుతాము, పర్యావరణాన్ని రక్షించగలుగుతాము.



మన సంప్రదాయాలను పరిరక్షిం చుకుందాం – శాస్త్రీయతను అర్థం చేసుకుని పాటిద్దాం!"

– ఓదెల చంద్రమౌళి
సైన్స్ టీచర్, ప్రజ్ఞ IIT అకాడమీ
9989224548

# దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి (మార్చి 27) (విజన్ ఆంధ్ర): పవిత్ర రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ A బ్లాక్ కాలనీలో సీనియర్ నాయకులు చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్– ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవలో ఎర్రగారి స్వామి !!

## - అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి రూ.51,116 విరాళం అందజేత

## - అభినందించి సన్మానించిన ఆలయ కమిటీ

నందిగామ,మార్చ్ 27(విజన్ ఆంధ్ర): నందిగామ మండల కేంద్రంలో పునర్నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ అభివృద్ధి కోసం దాతల నుండి విరాళాల సేకరణ కొనసాగుతూనే ఉంది. గురువారం నందిగామ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రగారి స్వామి గురుస్వామి గిరీషన్ నాయర్‌కు రూ. 51,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రగారి స్వామిని ఆలయ



కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ సర్పంచ్ లు జిల్లెల్ల వెంకట్ రెడ్డి,కొమ్ము కృష్ణ, వంకాయల రామన్న,జట్ట కుమార్, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్, చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ విఠల్,లక్ష్మయ్య యాదవ్,దేపల్లి అశోక్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,దార సురేష్,బండి రాజు,తుమ్మల నరసింహులు యాదవ్ సుబ్బు, నర్సింలు,తదితరులు ఉన్నారు.

# చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




రంగారెడ్డి బ్యూరో, మార్చి 27(విజన్ ఆంధ్ర): ఫరూఖ్ నగర్ మండలం రంగంపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. అలాగే మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ను విష్ణువర్ధన్ రెడ్డి గారు అభినందించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సేవా చేసే గుణం ఉండాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఎండలు అధికంగా ఉండడంవల్ల వడ దెబ్బ తగలకుండ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ మంచి నీరు ఎక్కువ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్,చేగు సుధాకర్ అప్ప,జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, రాజు నాయక్, శ్రీనివాస్, మరియు గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# పాఠశాలకు యువశక్తి యూత్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టమ్ వితరణ



జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : పాఠశాలకు యువశక్తి యూత్ ఆధ్వర్యంలో సౌండ్ సిస్టమ్ ను అందజేశారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని ప విద్యార్థుల సౌకర్యార్థం అదే గ్రామానికి చెందిన యువశక్తి యూత్ ఆధ్వర్యంలో గురువారం రోజున 15వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టమ్ ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు కే.రాజేశం, యువశక్తి యూత్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, శేఖర్, తిరుపతి, సురేష్,సాయి,ప్రవీణ్, ప్రణీత్ సతీష్, దయాకర్, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు అవకాశమివ్వాలి

## – వికారాబాద్ జిల్లా నాయకులు ఊరడి అశోక్ ముదిరాజ్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 27 (విజన్ఆంధ్ర) : త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు అవకాశం కల్పించాలని వికారాబాద్ జిల్లా నాయకులు ఊరడి అశోక్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ఇప్పటివరకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో ఒక ప్రకటనలో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి వర్గ విస్తరణలో ముదిరాజులకు అవకాశం కల్పించకపోతే పెద్ద సంఖ్యలో నిరసన కార్యయక్కరమం చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మార్చి 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదర్శించారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు కావాల్సిన వసతులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే బాలింతలు, తల్లులు పిల్లలకి ఫీడింగ్ ఇవ్వడానికి ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రారంభించిన కంటి శస్త్ర చికిత్స విభాగంలో సేవలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ఎన్ సి డి క్లినిక్ ను, అదేవిధంగా, మైత్రి ట్రాన్స్( ట్రాన్స్ జెండర్) క్లినిక్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ఖాళీ ప్రదేశాల్లో కొన్ని మొక్కలు నాటించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ స్కాన్ ఏర్పాటు కోసం సిద్ధం చేస్తున్న గదిని పరిశీలించి టీజీ ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం డిఈకి పలు సూచనలు చేశారు. అనంతరం, డయాలసిస్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రోగులకు ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల తనిఖీ

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో నిర్మాణంలో ఉన్న రెండు లెక్చర్ హాల్స్ ని నెల రోజుల్లోపు పూర్తి చేసి అప్పగించాలని ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా హాస్టల్ భవనాలను సందర్శించిన కలెక్టర్ నెలన్నర లోపు పూర్తి చేసి విద్యార్థులకు వసతి కల్పించేందుకు అప్పగించాలని ఆదేశించారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మొత్తం ఆగస్టు లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రంగారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, ఎన్ సి డి డాక్టర్ రామచంద్ర, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షల్లో స్లేట్ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : నవోదయ ప్రవేశ పరీక్షలో స్లేట్ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరచి ఎంపికయ్యారు. 2025 సంవత్సరానికి గాను విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల లో జన్నారం మండలకేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్, స్లేట్ పాఠశాలల నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు బుధవారంరోజున స్టేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దేవరకొండ అభిరామ్, రాథోడ్ భరద్వాజ్, దేవ విశ్వ సాయి తేజ్ కుమార్ లు అదేవిధంగా స్లేట్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఎం. అ యాన్, బి. చిన్న, ఎస్. అఖిలేష్ యాదవ్ లు నవో దయకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు సాధించిన ఈ ఘన విజయాన్ని మా ఉపాధ్యాయ బృందంతో కలిసి హృదయపూర్వకంగా విద్యార్థుల ను అభినందిస్తున్నామని అలాగే విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదం డ్రుల సహకారం ప్రోత్సాహం లేకుండా ఈ ప్రయా



ణం పూర్తయ్యేది కాదని, ప్రతి విజయానికి విద్యా ర్థుల పట్టుదల, ఉపాధ్యాయుల శ్రమతో పాటు త ల్లిదండ్రుల మద్దతు ఉంటేనే ఫలితాలు సాధించ గలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్లు శరీన్ ఖాన్, శ్యామ్ లాల్ , పాఠశాలల ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ (ఎం) ధర్నా

## 11 అంశాలపై AO కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ (ఎం) నాయకులు



భూపాలపల్లి జిల్లా 27 మార్చి (విజన్ ఆంధ్ర): పోడు భూములకు పట్టాలు, ఇంటి పట్టాలు, సింగరేణి, జెన్. కో క్రింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, ఆర్ & ఆర్ ప్యాకేజి అమలు, మౌళిక సదుపాయాలు కల్పించుట, తునికాకు బోనస్, సింగరేణి జెన్. కో ఆధారిత పరిశ్రమలు, బి.ఇ.డి, ఇంజనీరింగ్, లా కాలేజీల ఏర్పాటు, భూపాలపల్లికి రైల్వే మార్గం తదితర సమస్యలు పరిష్కరించుట గురించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సిపిఐ (ఎం) నాయకులు కార్యకర్తలు. భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలు వివిధ గ్రామపంచాయితీలలో మౌళిక సదుపాయాలు లేక ప్రజలు అనేక సమస్యలతో సతమత మవుతున్నారు. పోడు భూములకు పట్టాలు లేవు, ఇంటి పట్టాలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. సింగరేణి, జెన్. కో క్రింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు. ఆర్ & ఆర్ ప్యాకేజి అమలు చేసి ఇంటి నిర్మాణం చేయలేదు, జిల్లాలో వరి తర్వాత పెద్ద పంట అయిన తునికాకు కూలీలకు బోనస్ ఇవ్వలేదు, సింగరేణి , జెన్ కో ఆధారతి పరిశ్రమలు నెలకొల్పడంలో జాప్యం జరిగినది. లేదు. బి.ఇ.డి, ఇంజనీరింగ్, లా కాలేజి ఏర్పాటు లేదు, జిల్లా అభివృద్ధి కోసం రైల్వే మార్గం ఇప్పటి వరకు ఏర్పాటుకావున తమరు పై విషయాలను పరిశీలించి పై అధికారుల దృష్టికి తీసుకువెల్లి క్రింది డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. 1) జిల్లాలోని అటవి మండలాల్లో పట్టాలు లేని పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి, పోడు భూములు దున్నుకోవడానికి ట్రాక్టర్లను అనుమతించాలి, ఫారెస్ట్ అధికారుల దాడులు నిలిపివేయాలి. 2. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలు నిర్మించుకున్న పేదలందరికి ఇంటి పట్టాలు, ఇంటినెంబర్లు, కరెంటు సౌకర్యం, మంచి నీటి సౌకర్యం, రోడ్ల సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి. 3. జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో, జవహర్నగర్, రాజీవ్నగర్, బాంబులగడ్డ, సి.ఆర్.నగర్, శాంతినగర్, రాంనగర్, ఫక్కీర్గడ్డ వాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి, అదేవిధంగా పలిమెల మండలంలోని మండల కేంద్రంతో పాటు కాటారం మండలంలోని గ్రామాలు, ముత్తారం మండలంలోని గ్రామాలు, మండల కేంద్రాలతో పాటు నివాసం ఉంటున్న ఇండ్లకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి. 4. ముత్తారం మండలంలోని కనుకునూరు పలిమెల మండలంలోని క్రిష్ణంపాటు, పంకెన రెవెన్యూ భూములలో గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లను కెటాయించాలి. 5. భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి, జెన్.కో, మేడిగడ్డ, అన్నారం, తాడిచెర్ల ప్రాజెక్టులు, పరిశ్రమల క్రింధ భూములు కోల్పోయిన రైతాంగానికి 2013 భూ సేకరణ చట్ట ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలి. అదేవిధంగా దుబ్బపల్లి, గడ్డిగానిపల్లి, కాపురం గ్రామాలను తరలించి ఆర్ & ఆర్ ప్యాకేజి క్రింది ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. 6. సింగరేణి, జెన్ కో ఆధారిత పరిశ్రముల అయిన బొగ్గు శుద్ధి కర్మగారం, ఎరువుల కర్మగారం, సిమెంట్, కర్మగారాన్ని నెలకొల్పి జిల్లాలో ఉండే యువతకు ఉద్యోగ అవకాశాల కల్పించాలి.

7. జిల్లా కేంద్రంలో బి.ఇ.డి.కాలేజి, ఇంజనీరింగ్ కాలేజి, లా కాలేజిలు లేక హన్మకొండ, వరంగల్ జిల్లాలకు వెల్లి ఈ ప్రాంత విదార్థులు చదువుకోవడం చాలా ఇబ్బందిగా ఉన్నది, కావున వెంటనే ఏర్పాటు చేయాలి. 8. భూపాలపల్లి జిల్లాలో రైల్వేమార్గం ఏర్పాటు చేస్తామని గతపాలకులు ఉప్పల్ నుండి భూపాలపల్లి మీదుగా ఇల్లందు వరకు భూ సేకరణ జరిపి సర్వేలు వేసినారు, రైల్వే మార్గం ఉండడం వలన జిల్లా అభివృద్ధి అవుతుంది. వెంటనే భూపాలపల్లి జిల్లా ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయాలి. 9. జిల్లాలో వరి తర్వాత పెద్ద పంట అయిన తునికాకు సేకరణ పని గిరిజనలు, గిరిజనేతరులు చేస్తున్నారు. ఇప్పటి వరకు గత సంవత్సరం తునికాకు బోనస్ అందలేదు వెంటనే పరిశీలించి ఇప్పించాలి. 10. జిల్లాలో అంతర్గత రోడ్లు, తదితర మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. సదుపాయాల సౌకర్యానికి దృష్టి సారించాలి. 11. ఎండలు తీవ్రంగా ఉన్నటువంటి ఈ కాలంలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా మంచి నీటి కొరత ఉన్న ప్రాంతాలలో సరఫరా చేయించాలి.

## విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు, కంటి అద్దాలు



జన్నారం, మార్చ్ 27 (విజన్అంధ్ర): ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆర్ బిఎస్ కే ధ్వారా కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలను పంపిణీ చేశారు. రాష్ట్రీయ బాలిక సురక్షిత కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే )లో భాగంగా బుధవారం రోజున జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో వున్న ప్రభు త్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆర్ బిఎస్ కే జిల్లా సహాయ అధికారి గౌరీ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి కంటి జబ్బులు వున్న పరీక్షలు చేసి మందులు, కంటి అద్దాలు అందిస్తామని తెలిపారు. అనంతరం పాఠ శాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కట్ట రాజమౌళి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అదే విధంగా ఆర్ బిఎస్ కే ధ్వారా విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ తోపాటు మాధకద్రవ్యాలపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆర్ బిఎస్ కే జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరో గ్య కార్యకర్త పోచయ్య, ఉపాధ్యాయులు మురిమడుగుల రమేష్, రాజేందర్, ముల్కల తిరుపతి, సాగర్, కవిత, ముత్తె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సమ్మర్ న్యూట్రీఫెస్ట్



ఖమ్మం. మార్చ్ 27 (విజన్ ఆంధ్ర): జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో గురువారం నాడు జువాలజీ-మైక్రోబయాలజి-గర్ల్స్ సేఫ్టీ క్లబ్ -భాగ్యక్లబ్-ఐ.క్యూ.ఏ.సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ న్యూట్రీఫెస్ట్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు నుద్దేశించి మాట్లాడుతూ వేగవంతమైన జీవితంలో ప్రతి ఒక్కరూ పోషకాహారంలో తృణధాన్యాల ప్రాముఖ్యత పెరిగిందని, ప్రకృతిసిద్ధమైన పప్పు దినుసులు సమతుల్యంగా ఉపయోగించాల్సన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు ఆహారపు అలవాట్లపై శాస్త్రీయ ధృక్పధంతో ఉండాలన్నారు. విద్యార్థులు మిల్లెట్స్ రాగి, జొన్న, వివిధ వంద రకాలైన పోషకాహార పదార్థాలను ప్రదర్శిం చారు. కార్యక్రమంలో జువాలజివిభాగాధిపతి , ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా.అనితకుమారి, గర్ల్స్ సేఫ్టీక్లబ్ కన్వీనర్ డా.షేక్ గౌస్, భాగ్య హెల్త్ క్లబ్ కన్వీనర్ బి.వెంకటే శ్వర్లు, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా.జె.అనురాధ, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్. శాస్త్రి,డా.బానోత్ రెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .

## ఘనంగా రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం, మార్చి 27 ( విజన్ ఆంధ్ర): ఖమ్మం భీమ జ్యువెలర్స్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ భూక్య సురేందర్ ఆద్వర్యం లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నం ఫౌండేషన్ లో 200 మంధి కి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భూక్య సురేందర్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ లింగ స్వామి మాట్లాడుతూ అన్ని దానాలకంటే అన్నదానం గొప్పది, ఎందుకంటే అది ఒక వ్యక్తికి జీవనానికి అవసరమైన ఆహారాన్ని అందిస్తుంది, ఇది మిగిలిన దానాలకంటే ఎంతో విశిష్టమైనదిఅని అయన అన్నారు ఈ కార్యక్రమం లో అలీమ్ , మార్కెటింగ్ కోఆర్డినేటర్ అడెపు చంద్రశేఖర్, కిషోర్, అనురాధ,సిబ్బంది పాల్గొన్నారు

# రంజాన్ మాసంలో దైవ చింతనే పరమార్థం

**- రోజువారీగా 5 నమాజులు చదువుతారు**

**- ప్రత్యేకంగా తరాబి నమాజ్ చదువుతారు**

**- రంజాన్ మాసంలో 5 నమాజులతో పాటు తరాబి నమాజ్ చదువుతారు**

**- వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ సర్ఫరాజ్ నవాజ్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 25 ( విజన్ ఆంధ్ర ) : రంజాన్ మాసం ముస్లింలకు ప్రత్యేక పండుగ అని వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ సర్ఫరాజ్ నవాజ్ అన్నారు. అల్లా రంజాన్ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని భూమిపై నివసించే ప్రజలకు పంపించారన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం దైవ చింతనే పరమార్థంగా భావిస్తారని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల తన దుకాణంలో విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం ప్రత్యేకంగా తరాబి నమాజ్ చదువుతారని ఆయన తెలిపారు. రంజాన్ మాసం కాకుండా మామూలు రోజులలో ముస్లింలు 5 నమాజ్ లు చేస్తారని ఆయన వెల్లడించారు. రోజువారీగా చేసే 5 నమాజ్ లకు అదనంగా తరాబి నమాజ్ ప్రత్యేకమని ఆయన చెప్పారు. ఉదయం 5.30 గంటలకు మొదటి నమాజ్. మధ్యాహ్నం 1.30 గంటలకు రెండవ నమాజ్. సాయంత్రం 5.15 గంటలకు మూడవ నమాజ్. సాయంత్రం 6.40 గంటలకు నాల్గవ నమాజ్. రాత్రి 8.15 గంటలకు ఐదవ నమాజ్ ప్రతి రోజు 5 పూటలు నమాజ్ చేస్తారు. రంజాన్ మాసంలో చేసే ప్రత్యేక తరాబి నమాజ్ లో 20 రకాత్ లు ఉంటాయని వివరించారు. ప్రతి రోజు ఒక్క పారా చదువుతారు. రంజాన్ మాసంలో పవిత్ర ఖురాన్ ను తరాబి నమాజ్ లో ప్రతి ముస్లిం తప్పనిసరిగా చదవాలని ఆయన సూచించారు. ఖురాన్ ను చదువడానికి రానివారు ఖురాన్ ను చదివేటప్పుడు విధిగా శ్రద్ధగా వినాలన్నారు. నమాజ్ లో భాగంగా మొదటగా తగ్బీర్ అల్లాహు అక్బర్ తో ప్రారంభిస్తారు. ఆ తరువాత సూరే ఫాతేహా, పవిత్ర ఖురాన్ లోని సూరా చదువిన అనంతరం రుకూ చేస్తారని మహమ్మద్ సర్ఫరాజ్ నవాజ్ తెలిపారు. రుకూ తరువాత సజ్ద రెండు రకాత్ లు పూర్తి అయిన వెంటనే అత్తయ్యాత్ చదివి సలామ్ చేస్తామని ఆయన అన్నారు.

## పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లు : కేరళ ప్రభుత్వం నిర్ణయం

తిరువనంతపురం,మార్చి27(ఆర్ఎన్ఎ): కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్కుట్టి అన్నారు.


## అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్

### బిజెపిలో చేరిన బిక్కవోలు ఎంపిటిసిలు

కాకినాడ,మార్చి27: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే ఎంపీలు మొదలుకొని.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్బై చెప్పి.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.. తాజాగా, తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. బిక్కవోలులో పలువురు వైసీపీ ఎంపీటీసీలు పార్టీకి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ ఎన్నికల్లో తొస్సిపూడి ఎంపీటీ-సీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, రిటర్నింగ్ అధికారి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. టీ-డీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.. నూతన ఎంపీపీ సుమకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో, రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ ఎంపీపీ రాజీనామా చేయగా ఆ పదవికి నేడు ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. అయితే, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎంపీపీ స్థానం కోసం.. వైఎస్ఆర్సీపీకి చెందిన పదిమంది ఎంపీటీ-సీలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నట్టు- బీజేపీ నేతలపై విమర్శలు వినిపిస్తున్నాయి.. కో ఆప్షన్ సభ్యులు ఓట్లతో కలిపి బిక్కవోలు ఎంపీపీ పదవిని బీజేపీ దక్కించుకుంది.. రాష్ట్రంలో బీజేపీ తరపున ఎన్ని-కై-న మొట్టమొదటి ఎంపీపీ స్థానం ఇదే.. తొస్సిపూడికి చెందిన సుమా సూర్య చంద్రారెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం కొనసాగినట్టు- చెబుతున్నారు.. ఎన్నికకు కొద్దిసేపటి ముందే బీజేపీలో చేరి కండువాలు మార్చుకున్నారు ఎంపీటీ-సీలు..

# యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




వనపర్తి జిల్లా మార్చి 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఐకేపీ, పీఏసీఎస్, మిల్లుల యజమానులు, రవాణా సంస్థలతో ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు షెడ్, కూర్చోడానికి కుర్చీలు, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏదైనా సెంటర్లో మౌలిక సదుపాయాలు లేనిపక్షంలో కమిషన్ నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించాలని, రైతులందరికీ మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిల్లులకు ధాన్యం తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని, రవాణా సంస్థలు సకాలంలో లారీలను అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. ఏ గ్రేడ్ వరికి రూ. 2320 , సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 లు బొనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ద్వారా కెయింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా కనీసం 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్న రకం ధాన్యం గుర్తించేందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా శిక్షణ ఇప్పించాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున తేమ శాతం 14 త్వరగా వచ్చేస్తుందని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని నిర్దేశించిన గోదాములు లేదా మిల్లు కు తరలించాలని సూచించారు. వచ్చిన ధాన్యాన్ని దింపుకొని వెంటనే ట్రక్ షీట్ పంపించాలని, ట్రక్ షీట్ ఆధారంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేరకు టార్పాలిన్ లు, గన్ని బ్యాగులు, తేమ మిషన్లు, ధాన్యం తుర్పారబెట్టే యంత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఏప్రిల్ , 1 నుండి జిల్లాలో కొన్ని చోట్ల వరి కోతలు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని అందువల్ల ఆ లోపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. వరి కోతల యంత్రాలు 19-20 మధ్యలో ఆర్.పి.యం ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఐకేపీ, పీఏసీఎస్ సభ్యులు, మిల్లుల యజమానులు మరియు రవాణా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి


## ప్రైవేట్ వైద్యుల తీరుతో ఆందోళన

నిజామాబాద్,మార్చి27 : ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు ప్రజల ప్రాణాలదీమదకు తెస్తున్నారు. ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తున్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దశలో జిల్లాల్లో కూడా ఆస్పత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్లపై జిల్లా వైద్యాధికారులు గతంలో ఓమారు మెరుపుదాడులు చేశారు. పలువురు ఆర్ఎంపీలు దవాఖానలు ఏర్పాటు చేసి వైద్యం చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా క్లినిక్లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొందరు ఆర్ఎంపీలు ప్రభుత్వ అనుమతులు పొందకుండానే వైద్యశాలలు నిర్వహిస్తున్నారు. చిన్నపాటి అనారోగ్యానికి గురై వారి వద్దకు వెళ్తే రోగులను భయాందో ళనకు గురి చేస్తున్నారు. అవసరం లేకున్నా పలు టెస్టులు చేయిస్తున్నారు. మందులు అంటగడుతున్నారు. అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నావని అధికారులు పలుచోట్ల గుర్తించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైద్యశాలలు, ఆర్ఎంపీలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఆకట్టుకున్న అన్నమయ్య సంకీర్తనల వ్యాఖ్యాన సహిత గాత్రగోష్ఠి

హైదరాబాద్ మర్చి 2025 ( ఆకెళ్ళ విశ్వనాథ్ ) : పద కవితా పితామహుడు శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల 522 వ వర్ధంతి మహోత్సవంలో భాగంగా "శ్రీ సప్తగిరీశ సంకీర్తనా సౌరభం , 'వ్యాఖ్యాన విశారద' వెంకట్ గరికపాటి అన్నమయ్య సంకీర్తనల పై వ్యాఖ్యాన సహిత గాత్రగోష్ఠి కార్యక్రమం ఆహుతులను భక్తి పార్వశ్యంలో మైమరపింపజేసింది , అలౌకిక ఆనందాన్ని అంది ంచింది. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సాంస్కృతిక రంగంలో వైవిధ్య కార్యక్రమాల రూపాకల్పన, నిర్వహణ లో తమకంటూ మంచి గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ వ్యస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్ గొర్తి నేతృత్వంలో బుధవారంనాడు సమావేశ మందిరం, మొదటి అంతస్తు, రవీంద్రభారతి హైదరాబాద్ లో నిర్వహించిన ఈ 'శ్రీ సప్తగిరిశ సంకీర్తనా సౌరభం' వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ముందుగా, ఇటీవలే స్వర్గస్తులైన 'అన్నమయ్య నాద సుధా సమ్రాట్ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ కి సభికులు నివాళి అర్పించారు. వ్యాఖ్యాన విశారద' వెంకట్ గరికపాటి జనరల్ మేనేజర్, ఎస్ బి ఐ, అన్నమయ్య సంకీర్తనలపై అద్భుతంగా వ్యాఖ్యానం అందజేయడం, అనంతరం ఆ అన్నమయ్య సంకీర్తనలను గాయనీ గాయకులు పవన్ ఉమాపతి, లక్ష్మీ గాయత్రి కేశవ్, శ్రీనికా మహతి, శ్రీచందన అనంభొట్ల, శ్రీకర్ జొన్నల గడ్డ, శ్రీహర్ష దుద్దిళ్ళ, వేదుల గాయత్రి, సింధుజ, పి. శ్రీరమణి, యశ్వర్థిక జొన్నలగడ్డ, సాహితి వాచస్పతి ఎంతో సుమధురంగా, శ్రవణానందకరంగా ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు, భక్తి పారవశ్యంలో ప్రేక్షకులను ముంచెత్తారు. ఈ సంకీర్తనలకు చక్కటి వాయిద్య సహకారం దత్తాత్రేయులు , జయ కుమార్ ఆచార్య, గురుప్రసాద్ అందించారు. ఈ అన్నమయ్య సంకీర్తనల వ్యాఖ్యాన సహిత గాత్రగోష్ఠి కార్యక్రమానికి సభాధ్యక్షుడుగా సాహితీవేత్త సుధామ వ్యవహారించేగా, ముఖ్య అతిథిగా సాహితీవేత్త డాక్టర్. వోలేటి పార్వతీశం , విశిష్ట అతిథిగా మామిడి హరికృష్ణ సంచాలకుడు , భాషా సాంస్కృతిక శాఖ, గౌరవ అతిథిగా కలగా కృష్ణమోహన్ గేయరచయిత, స్వరకర్త , ప్రత్యేక అతిథిగా కె. రామాచారి సంగీత గురువు, దర్శకులు వ్యవస్థాపకులడు , ఎల్.ఎమ్.ఏ., ఆత్మీయ అతిథిగా చిత్రకారుడు కూచి హాజరై, అన్నమయ్య సంకీర్తనలను వినసొంపుగా ఆలపించిన గాయని గాయకులను అభినందించి ఆశీర్వదిచారు. చక్కటి కార్యక్రమాన్ని రూపొందించిన నిర్వాహకుడు గొర్తి చంద్రశేఖర్ ను ప్రశంశించారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు..



విజన్ ఆంధ్ర: ఎల్బీనగర్. మార్చ్ 27 : హస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్ సుజాత నాయక్ పై అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనా, ఇప్పటికీ ఆయనను అరెస్ట్ చేయకపోవడంతో గిరిజన సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఢిల్లీ లోక్ నాయక్ భవన్ లో జాతీయ ఎస్సీ ఎస్టీ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి ఫిర్యాదు పత్రాన్ని అందజేసారు. స్పందించిన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఎమ్మెల్యేకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. గిరిజన సంఘాల నాయకులు డాక్టర్ వెంకటేష్ చౌహన్,అశోక్ రాథోడ్,కొర్ర లక్ పతి నాయక్,శివ నాయక్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



ఖమ్మం, మార్చి -27 ( విజన్ ఆంధ్ర ): సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపిలకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌర సరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్న 37 ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 137 కు పెంచడం జరిగిందని అన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉందని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశం లో డిఆర్డిఓ సన్యాసయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ , మార్చి 27 (విజన్ ఆంధ్ర) : ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా చిట్యాల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ సిబ్బంది రిజిస్టర్ ,ఓపి, ఇన్ పేషెంట్లు ,మందులు, ఇతర రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు చేస్తున్నారా? ప్రతిరోజు ఎంత మంది ఆసుపత్రికి వస్తున్నారు? ఎన్ని గర్భిణీ స్త్రీ కేసులు ఉన్నాయని? ప్రశ్నించారు. ఏమైనా సమస్యలున్నాయా ?అని ప్రశ్నించగా విద్యుత్ సమస్య ఉందని జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా, తక్షణమే ఆ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రి ద్వారా నిర్వహించే ప్రసవాల సంఖ్యను పెంచాలని, అబార్షన్లను నియంత్రించాలని, అలాంటి వాటిని ప్రోత్సహించొద్దన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకునే విధంగా అర్హులైన జంటలను ప్రోత్సహించాలని వారికి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ విజయ ,తదితరులు ఉన్నారు.

# ఆర్టిసి కార్మికుల సేవలు ప్రశంసనీయం...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మార్చి -27 ( విజన్ ఆంధ్ర ): ప్రజల జీవన వ్యవస్థ సజావుగా జరిగేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయమనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. గురువారం ఖమ్మం బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి జిల్లా కలెక్టర్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శరీరంలో రక్తం ఎంత ముఖ్యమో ప్రజలకు సేవలు అందించే ఆర్టిసి కూడా అంతే ముఖ్యమని, ప్రజలకు చాలా సేవలను ఆర్టిసి కార్మికులు అందిస్తున్నారని, వీరి కృషి ఫలితంగా నేడు విద్యార్థులకు విద్య, మహిళలకు ఉపాధి అవకాశాలు, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందుతున్నాయని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడి పని చేస్తున్నారని, ప్రస్తుత వేసవి కాలంలో వారికి ఉపయోగపడే విధంగా జిల్లా యంత్రాంగం తరుపున 650 బాటిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల పిల్లల చదువులు, డిపోలో ఇతర సౌకర్యాలు, ఇబ్బందులను తమ పరిధి మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. సమాజంలో మనం ఎంత బాగా పని చేసినా గుర్తింపు రాదని, మనం లేని సమయంలో లోటు బాగా తెలుస్తుందని, అటువంటి విభాగాల్లో ఆర్టిసి ఒకటని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఉన్న సమస్యలను డిపో మేనేజర్ కు అందించాలని, జిల్లా పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఆర్టిసి కార్మికులందరికీ ఫైనాన్షియల్ ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ప్రత్యేకంగా పంపి శిక్షణా తరగతులు ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. మహిళా కండక్టర్లు, సిబ్బందికి మార్గ మధ్యంలో ఉన్న అవసరమున్న చోట పెట్రోల్ బంక్ లలో ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్, మెకానికల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, డిపో మేనేజర్ దినేష్ కుమార్, డ్రైవర్లు, కండక్టర్, సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో ఇరిగేషన్ సమస్యల పై శాసనసభలో లేవనేత్తిన ఎమ్మెల్యే వేముల...



నిజామాబాద్,మార్చి 27 (విజన్ ఆంధ్ర): శాసన సభ సమావేశాల్లో భాగంగా గురువారం జీరో అవర్ లో బాల్కొండ నియోజకవర్గం ఇరిగేషన్ శాఖకు పలు సమస్యలను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సభలో లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ప్యాకే జ్ 21 A పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు ఇవ్వాలి అని అన్నారు. బాల్కొండ,నిజామాబాద్ రూరల్,ఆర్మూర్,మెట్ పల్లి నియోజకవర్గాల్లో సుమారు 2,12,000 ఎక రాలకు సాగు నీరు ఇవ్వడానికి నిర్దేశించిన ప్రాజెక్ట్ ప్యాకేజ్ 20,21,21A 4800 కోట్లతో మొదలు పెట్టి గత ప్రభుత్వ హయాంలోనే 70 శాతం పనులు పూర్తి చేసి సుమారు 3300 కోట్లు ఖర్చు చేశారు.

మిగతా పనులు కూడా తొందరగా పూర్తి చేయాలి.

ముఖ్యంగా ప్యాకేజ్ 21 A మెట్ ప ల్లి సెగ్మెంట్ లో బాల్కొండ నియోజవర్గంలోభీంగల్,వేల్పూర్, కమ్మర్పల్లి,మోర్తాడ్ మండలాలకు కలిపి 80 వేల ఎకరాలు,నిజామాబాద్ రూరల్ జక్రాన్ పల్లి మండ లంలో 28000 ఎకరాలు,ఆర్మూర్ నియోజకవర్గం లో 6000 ఎకరాలు మరియు మెట్పల్లి నియోజ కవర్గంలో 12000 ఎకరాలు సాగు నీరు అందించ వచ్చు అని అయన తెలిపారు. ప్యాకేజ్ 21ఎ మెట్ పల్లి సెగ్మెంట్ లో దాదాపు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని,హెడ్ వర్క్స్,పంప్ హౌజ్ లు,మెయిన్ డిస్ట్రిబ్యూటరి లైన్ ,మెయిన్ లైన్ పూర్తి అయ్యింది. ఒక డిస్ట్రిబ్యూటరి లైన్ వేయాల్సి ఉంది అని అన్నారు. ది పైప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్. దీనికి నిధుల కొరత లేదు,బ్యాంక్ తో లింక్ అయ్యి ఉంది. ప్యాకేజ్ 21 A మిగతా 20 శాతం పనులు పూర్తి చేసినట్లయితే 6 నెలల్లోనే 1,20,000 ఎకరాలకు సాగు నీరు అందించవచ్చు అని,కావున పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు. 9274 ఎకరాలకు సాగు నీరు అందించే చిట్టాపూర్,సుర్బిర్యాల్,ఫత్తే పూర్ పనులు వేగవంతం చేయాలి అని,శ్రీరా మ్ సాగర్ నుండి తీసుకోబడిన మరొక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ చిట్టాపూర్,సుర్బిర్యాల్,ఫత్తెపూర్ లిఫ్ట్ గత ప్రభుత్వంలో సుమారు 9274 ఎకరాలకు సాగు నీరు ఇవ్వడానికి 150 కోట్లతో ఈ ప్రాజెక్ట్ చేపట్ట బడింది. ఇందులో బాల్కొండ నియోజకవ ర్గంలో చిట్టాపూర్, శ్రీరాంపూర్, బాల్కొండ గ్రామాలకు 60 కోట్లతో 3474 ఎకరాలు ఆర్మూర్ నియోజకవర్గం లో ఫతేపూర్,సుర్బియాల్ గ్రామాలకు 90 కోట్లతో 5800 ఎకరాలకు ఈ లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందిం చవచ్చు. పనులు నెమ్మదిగా సాగుతున్నా యని,పనులు వేగవంతం చేసి లిఫ్ట్ ప్రాజెక్ట్ త్వర గా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వేముల కోరారు.

# రాళ్ళచిట్టంపల్లి అభివృద్ధికి అహర్నిశలు కృషి

- వార్షిక మొత్తం ఆస్థి పన్ను రూ.91,789
- భూమి చదును పనులు కొనసాగుతున్నాయి
- ఎండాకాలం దృష్ట్యా కూలీలకు రక్షణ చర్యలు
- నీటిని పొదుపుగా వాడుకోవాలి
- రాళ్ళచిట్టంపల్లి కార్యదర్శి గోదేశి సురేష్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 27 ( విజన్ ఆంధ్ర ) : రాళ్లచిట్టంపల్లి గ్రామం అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నామని కార్యదర్శి గోదేశి సురేష్ అన్నారు. గ్రామ వార్షిక మొత్తం ఆస్థి పన్ను 91 వేల 789 రూపాయలు 100 శాతం వసూలు చేశామని స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలో గల రాళ్లచిట్టంపల్లి గ్రామం లో పంచాయతీ కార్యదర్శి గోదేశి సురేష్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాతన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ఎండాకాలంలో నీటి సమస్య రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామంలో రెండు బోర్లు సక్రమంగా పని చేస్తున్నాయని తెలిపారు. ఒకటి సింగిల్ ఫేస్ మరొకటి త్రీఫేస్ మోటర్లు ఉన్నాయని చెప్పారు. మిషన్ భగీరథ నీళ్లు రోజుకు రెండు పూటలు వస్తున్నాయని వెల్లడించారు. జిపి కార్మికులకు నెలసరి జీతాలు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. ముగ్గురు జిపి కార్మికులలో ఇద్దరు మల్టీపర్పస్ వర్కర్స్ గా ఒకరు నీటి సరఫరా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నారని వివరించారు. ఉపాధి హామీ పనులలో భాగంగా భూమి చదును పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. భూమి చదును పనులలో ఈ రోజు 120 మంది కూలీలు పనిచేశారని చెప్పారు. ఉపాధి హామీ పనులను రోజు పర్యవేక్షిస్తున్నానని ఆయన తెలిపారు. కూలీల రక్షణ లో భాగంగా నీడనిచ్చే నెట్, ఓఆర్ఎస్ పాకెట్లు, తాగునీరు, టాబ్లెట్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఉపాధి హామీ పనులలో ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తే తగు వైద్య సహాయం అందించేందుకు ఆశా వర్కర్ అంజమ్మ అందుబాటులో ఉంటుందన్నారు. గ్రామంలో మొత్తం 321 జాబ్ కార్డులు ఉన్నాయని తెలిపారు. కొత్తగా ఎవరికైనా జాబ్ కార్డు అవసరం ఉన్నవారు నా దృష్టికి తెస్తే వారికి జాబ్ కార్డు ఇస్తామన్నారు. 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు వేశారని అన్నారు. ఎండాకాలం దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలని కార్యదర్శి సూచించారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో అవసరమైతేనే ఇండ్ల నుండి బయటికి రావాలని కార్యదర్శి గోదేశి సురేష్ హితవు పలికారు.

# జిల్లా జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి ముత్యాల రామగోవింద రెడ్డి

## ప్రకటించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి శ్రీధర్ చెరుకూరి




కడప, మార్చి 27(విజన్ ఆంధ్ర): కడప జిల్లా జడ్పీ చైర్మన్ గా వైయస్సార్సీపీ బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ, ఎన్నికల అధికారి ఓబులమ్మ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవి కి అభ్యర్థిని ప్రతిపాదించాలని జెడ్పీటీసీ సభ్యులను కోరడంతో. పోరుమామిళ్ల జడ్పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డిలు బి. మఠం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవింద రెడ్డి పేరును ప్రతిపాదించడంతో పాటు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. తదుపరి ఏ ఒక్క అభ్యర్థి పేరును కూడా ప్రాదేశిక సభ్యులు, ప్రతిపాదించకపోవడం, వైఎస్ఆర్సిపికి చెందిన ప్రాదేశిక సభ్యుల కోరం కూడా సరిపడా ఉండడంతో. బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామ గోవిందా రెడ్డిని వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది. అనంతరం వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ముత్యాల రామ గోవింద రెడ్డితో జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అమలులో వున్న శాసనం, రాజ్యాంగం పట్ల శ్రద్ధతో స్వీకరించ బోవు బాధ్యతలను సత్యనిష్టతో భగవంతుని సాక్షి గా నిర్వహిస్తానని జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన ముత్యాల రామ గోవిందరెడ్డితో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యుడు ముత్యాల రామ గోవిందరెడ్డి జడ్పీ సీఈఓ ఓబులమ్మకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి రమేష్ యాదవ్,యంవి.రామచంద్రారెడ్డి,డిసీ గోవింద రెడ్డి,ఇతర నేతలు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 50 మంది జెడ్పీటీసీ సభ్యులుండగా ఇందులో పులివెందుల జెడ్పీటీసీ, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలు ఖాళీ ఏర్పడగా ప్రస్తుతం జిల్లా పరిషత్లో 48 మంది జెడ్పీటీసీ సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జెడ్పీటీసీ జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైఎస్సార్సీపీ నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులే వుండడంతో జడ్పిటిసి అధ్యక్ష ఎన్నిక లాంఛన ప్రాయంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు,జడ్పిటిసి సభ్యులు , పాల్గొన్నారు.

# కడప గెలుపుతో సంబరాలు వద్దు

## రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

## రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కడప,మార్చి27 : కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కై-వసం చేసుకుంది.. దీనిపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. హాట్ కామెంట్స్ చేశారు.. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి లాగా ఎన్నికలు జరగకుండా రౌడీయిజం, పోలీస్ ఇజంతో ప్రవర్తించలేదన్నారు. మా ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయింది.. మేం ఎక్కడ కూడా ఏ మున్సిపల్ చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎంపీపీని దించేందుకు మా నాయకత్వం కానీ, మేము కానీ ముందుకు రాలేదన్నారు.. ఉమ్మడి కడప జిల్లాలో జడ్పీ చైర్మన్ దక్కించుకున్నామంటూ వైసీపీ వారు కేకులు కోసుకోవడం, దండలు వేసుకోవడం వంటివి చేస్తూ హడావిడి చేస్తున్నారు.. ఉమ్మడి కడప జిల్లాలోని 50 జడ్పీటీసీలు రాజీనామాలు చేసి ఈరోజు ఎన్నికలకు వస్తే ఎవరు గెలుస్తారో తెలుస్తుందంటూ.. వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.. వైసీపీ వాళ్లు వాళ్ల కుర్చీల కోసం వాళ్లే కొట్లాడుకొని తెలుగుదేశంపై మేం యుద్ధం చేసి జడ్పీ చైర్మన్ ను కైవసం చేసుకున్నామంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి... త్వరలో అన్ని స్థానాల్లో కూటమి ప్రభుత్వం పోటీ చేస్తుంది.. గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎలా గెలిచారో ఆ విధంగా స్థానిక సంస్థలలో కూటమి అభ్యర్థులు కూడా అత్యధిక మెజార్టీతో గెలుస్తారనే నమ్మకాన్ని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెలిబుచ్చారు.

# కొడాలి నానికి జగన్ పరామర్శ : ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా


అమరావతి,మార్చి27 :వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని ఫోన్‌లో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని నిర్ధారించిన ఏఐజీ వైద్యులు.. వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలు న్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు- వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటు-ందని నాని కుటు-ంబ సభ్యులకు ఏఐజీ డాక్టర్లు సమాచారం ఇచ్చారు. ఇక, డాక్టర్లతో మాట్లాడి కొడాలి నాని అనారోగ్యంపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బంధువులు, సన్నిహితులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో నాని ఆరోగ్యంపై ముందుగా వెల్లడించని వైసీపీ నేతలు.. అయితే, నిన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిరావడంతో హైదరాబాద్ లోని కొండాపూర్ గల ఏఐజీ ఆసుపత్రిలో అతడ్ని జాయిన్ చేశారు. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో కొడాలి నాని చికిత్స పొందుతున్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం 28-03 - 2025




# స్వయం సహాయక మహిళా సంఘాల ను ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్




నల్లగొండ, మార్చి 27 (విజన్ ఆంధ్ర) : ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ, సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని , భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు , సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటా ను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయి లో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమా ల పై ఆయన సమీక్షించారు. సర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

### వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం

నల్గొండ, మార్చి27 : నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు..



విజన్ ఆంధ్ర: ఎల్బీనగర్. మార్చ్ 27: హస్తినాపురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్ సుజాత నాయక్ పై అసభ్యకర వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనా, ఇప్పటికీ ఆయనను అరెస్ట్ చేయకపోవడంతో గిరిజన సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఢిల్లీ లోక్ నాయక్ భవన్ లో జాతీయ ఎస్సీ ఎస్టీ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి ఫిర్యాదు పత్రాన్ని అందజేసారు. స్పందించిన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఎమ్మెల్యేకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. గిరిజన సంఘాల నాయకులు డాక్టర్ వెంకటేష్ చౌహన్,అశోక్ రాథోడ్,కొర్ర లక్ పతి నాయక్,శివ నాయక్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ఇక జర్నలిస్టులు అనే జీవులు కనిపించకుండా పోతారా..?!

సిద్దిపేట జిలా, మార్చ్ 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):
విలేకరులపై ప్రత్యేక కథనం

రిపోర్టర్లు లేరు సబ్ ఎడిటర్లు లేరు ప్రూఫ్ రీడర్లు లేరు. పేజీ మేకప్ ఆర్టిస్టులేరు, ఫోటోగ్రాఫర్లు లేరు,ఐనా సరే, డెయిలీ పేపర్ పబ్లిషైంది, ప్రింట్ ఎడిషన్, డిజిటల్ ఎడిషన్ మార్కెట్‌లోకి వచ్చేశాయి. నిజం "ఇల్ ఫోగ్లియో" (Il Foglio) అనే ఇటాలియన్ పత్రిక తొలిసారిగా పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాయంతో ఒక ఎడిషన్‌ను ప్రచురించడం ద్వారా చరిత్ర సృష్టించింది. ఈ ప్రయోగం 2025 మార్చి 18 నుంచి ప్రారంభమైంది, ఒక నెలపాటు కొనసాగుతుంది. అంటే ఇక జర్నలిస్టులు కనిపించరా..? ఆ వృత్తికి మంగళం పాడినట్టేనా..? వీళ్లందరూ వేరే వృత్తులు వెతుక్కోవల్సిందేనా..? అసలే ప్రింట్ మీడియా రోజులు లెక్కపెట్టుకుంటోంది. ఇక ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కూడా పిడుగుపాటుగా మారనుందా..?

అనేక రంగాల్లో ఏఐ ప్రవేశించాక కొలువులు పోతున్నాయి. ఏఐ ఆ స్థానాల్ని ఆక్రమిస్తోంది. జర్నలిజం గతి కూడా అంతేనా..? ఇదీ ఓ ప్రశ్న ముందుగా ఆ ఏఐ డెయిలీ గురించి నాలుగు ముక్కలు. ఈ ప్రత్యేక ఏఐ ఎడిషన్, "ఇల్ ఫోగ్లియో ఏఐ" (Il Foglio AI) పేరుతో, నాలుగు పేజీలతో కూడిన ఒక సప్లిమెంట్‌గా రూపొందించబడింది, ఈ పత్రిక రోజువారీ వార్తలు, విశ్లేషణలు, సంపాదకీయాలు మరియు పాఠకుల నుంచి వచ్చిన లేఖలను కూడా AI ద్వారా రూపొందించింది.

ప్రాజెక్ట్ ఉద్దేశం : ఈ ప్రయోగం జర్నలిజంలో AI యొక్క ప్రభావాన్ని పరీక్షించడానికి మరియు దాని ఉపయోగాన్ని ఆచరణాత్మకంగా అర్థం చేసుకోవడానికి రూపొందించబడింది. పత్రిక సంపాదకుడు క్లాడియో సెరాసా (Claudio Cerasa) దీనిని ''జర్నలిజాన్ని పునరుజ్జీవింపజేయడం" కోసం ఒక అవకాశంగా చూశారు, అది దాన్ని నాశనం చేయడానికి కాదని పేర్కొన్నారు.

కంటెంట్ : మొదటి ఎడిషన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఒక కథనం, "పుతిన్, ది 10 బిట్రేయల్స్" అనే వ్యాసం (రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యొక్క 20 ఏళ్ల వాగ్దాన ఉల్లంఘనలు), ఇటలీ ఆర్థిక వ్యవస్థ గురించి ఒక సానుకూల కథనం, మరియు యువ యూరోపియన్లలో "సిచుయేషన్‌షిప్స్" (స్థిరమైన సంబంధాలకు దూరంగా ఉండే ధోరణి) గురించిన విశ్లేషణ ఉన్నాయి.

చివరి పేజీలో AI రాసిన పాఠకుల లేఖలు కూడా ఉన్నాయి, వాటిలో ఒకటి 'AI మనుషులను నిష్ప్రయోజనం చేస్తుందా?" అని ప్రశ్నించింది.

ప్రక్రియ : జర్నలిస్టులు AI టూల్స్‌కు ప్రశ్నలు వేయడం, ఆ సమాధానాలను చదవడం మాత్రమే చేశారు. వ్యాసాలు, శీర్షికలు, కోట్స్, సారాంశాలు అన్నీ AI ద్వారా రూపొందించబడ్డాయి. వ్యాసాలు స్పష్టంగా, వ్యాకరణ దోషాలు లేకుండా ఉన్నప్పటికీ, మానవుల నుంచి నేరుగా కోట్స్ లేకపోవడం ఒక పరిమితిగా కనిపించింది.

ప్రభావం : మొదటి రోజు పత్రిక అమ్మకాలు 60% పెరిగాయని సెరాసా తెలిపారు. ఈ ప్రయోగం కొత్త పాఠకులను ఆకర్షించింది మరియు జర్నలిజంలో AI యొక్క సామర్థ్యంపై చర్చను రేకెత్తించింది. ఐతే నిజంగానే ఇది జర్నలిజానికి చరమగీతం పాడుతుందా సమీప భవిష్యత్తులో ఇదీ అసలు ప్రశ్న ఒక ఉదాహరణ ముందుగా చెప్పుకుందాం ఏఐ ఆధారితంగా ఆమధ్య టీవీ న్యూస్ రీడింగ్ చేయించారు గుర్తుందా..? ఏమైంది..? దిక్కూమొక్కూ లేకుండా కొట్టుకుపోయింది ఆ ప్రయోగం. ఒరిజినల్ ఒరిజినలే, ఆర్టిఫిషియల్ ఆర్టిఫిషియలే.

AI సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇల్ ఫోగ్లియో ప్రయోగం దీనికి ఒక ఉదాహరణ. AI సాధారణ వార్తల రచన, సారాంశాలు, డేటా విశ్లేషణలు వంటి పనులను త్వరగా, తక్కువ ఖర్చుతో చేయగలదు. కానీ, కొన్ని కీలక అంశాల్లో జర్నలిస్టుల పాత్ర ఇప్పటికీ అనివార్యం ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం: AI ఇంటర్వ్యూలు చేయలేదు, మానవ సోర్స్‌ల నుంచి సమాచారం సేకరించలేదు లేదా సంక్లిష్ట కథనాలను వెలికితీయలేదు. ఇవి జర్నలిస్టుల సృజనాత్మకత,నైతిక ఆలోచనలపై ఆధారపడతాయి.

నైతికత మరియు బాధ్యత AI వాస్తవాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు లేదా సందర్భాన్ని పట్టించుకోకపోవచ్చు. మానవ జర్నలిస్టుల ద్వారా వాస్తవాలను తనిఖీ చేయడం, నిష్పాక్షికతను నిర్వహించడం ఉంటుంది సృజనాత్మకత: AI రాసిన వ్యాసాలు సాంకేతికంగా సరైనవైనా, మానవ జర్నలిస్టులు అందించే లోతైన అంతర్దృష్టి, భావోద్వేగ సంబంధం లేకపోవచ్చు.

సెరాసా అభిప్రాయం ఏమిటంటే..? AI మానవులతో పోటీపడగలదు, కానీ దీర్ఘకాలంలో ఈ పోటీ సామర్థ్యాన్ని పెంచాలి" అని, భవిష్యత్తులో, AI రొటీన్ పనులను చేస్తుండగా, జర్నలిస్టులు మరింత సృజనాత్మకంగా, విమర్శనాత్మకంగా ఆలోచించే పాత్రలకు మారవచ్చు. కాబట్టి, జర్నలిస్టుల అవసరం పూర్తిగా తొలగిపోకపోవచ్చు, కానీ వారి పనితీరు ఖచ్చితంగా మారుతుంది.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే...

ముధోల్,మార్చి 27(విజన్ ఆంధ్ర): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఏఐ సీసీ తెలంగాణా రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు గురువారం నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని హిప్నెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి,భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిందే ఆనంద్ రావు పటేల్ ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు,ఈ సందర్భంగా వారు మహనీయులు భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన బాపూజీ,భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యొక్క అస్తిత్వాన్ని,వారి కృషిని గుర్తుచేశారు,రాజ్యాంగంలో ప్రతి ఒక్క పౌరుడికి సమానత్వం,అధికారం,మరియు అన్ని విధాలుగా జీవించే స్వేచ్ఛ కల్పించారని పేర్కొన్నారు,దానికి అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని సమర్థించారు,కేంద్రంలోని బీజేపీ పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తుంని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైన్యంలా పనిచేయాలన్నారు,సమాజంలో సమానత్వం మరియు పౌరహక్కుల పరిరక్షణ కోసం బాపు జీ మరియు డా.అంబేద్కర్ చేసిన పథాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు,పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ నారాయణ రావు పటేల్,మాజీ ఎంపీపీ



బాశెట్టి రాజన్న,మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, మాజి ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,మాజి ఎంపిటిసి చంద్రశేఖర్,మాజి సర్పంచ్లు బాలాజీ,శ్యాం పటేల్, ఎస్.ఆనంద్,లస్మన్న,నాయకులు కులు పీరాజీ, మోహన్ గౌడ్,లచ్చన్న,పోశెట్టి,మౌలాఖాన్, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు..

# వీణా విద్వాన్ అయ్యగారి శ్యామసుందరం కు ఘన సన్మానం

హైదరాబాద్ మర్చి 2025 ( ఆకెళ్ళ విశ్వనాధ్ ) : ప్రఖ్యాత రాగవర్ధని కల్చరల్ సొసైటీ, ప్రముఖ విజ్ఞాన సమితి సంస్థ ఆనందనగర్, ఖైరతాబాద్, హైదరాబాద్ , హోప్ అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త నిర్వహణలో సూరి వెంకటేశ్వర్లు అధ్యక్షుడు, వి. వి. సుగ్నన్ సెక్రటరీ నేతృత్వంలో గురువు దివంగత మల్లాది బాలవర్ధనమ్మ 25వ వార్షికోత్సవం సందర్భంగా స్మారక కచేరీ కార్యక్రమాన్ని శ్రీ పన్నాలాల్ బన్సిలాల్ కళ్యాణ వేదిక, కమ్యూనిటీ హాల్, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్ లో మంగళవారంనాడు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంమానికి ముఖ్యఅతిథిగా సుప్రసిద్ధ గాయకుడు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ,హైదరాబాద్ బ్రదర్స్ ఫేమ్ దువ్వూరి రాఘవాచారి హాజరవ్వగా, గౌరవఅతిథులుగా గీత రచయిత, సంగీత స్వరకర్త, కలాగ కృష్ణ మోహన్, నేషనల్ మ్యూజిక్ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. వి. చన్నారావు, పాల్గొని వీణా విద్వాన్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డ్ గ్రహీత అయ్యగారి శ్యామసుందరంను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి. వి. మోహన కృష్ణ ఇతరులు రచించి




కంపోజ్ చేసిన కీర్తనలతో కూడిన సంగీత కచేరీని గాయనీ గాయకులు డి.వి. మోహన కృష్ణ, ఎ. శ్రీదేవి, మాళవిక, డా. కుప్ప శారద, భాస్కరుణి సాయి చరణ్, హరిణి, మైలవరపు గౌతమ శర్మ, పి. శ్యామ సుందర్, పి.ఎస్.కె. రామకాంత్, మాస్టర్ మయూఖ్, నాగ సునీత, ఎస్. రవిశంకర్ ఠాగూర్ సుమధురంగా, శ్రావణానందకరంగా ఆలపించి సంగీత ప్రియులను ప్రేక్షకులను అలరించారు. వీరికి వాయిద్య సహకారం ఆర్. దినకర్ వయోలిన్, పి. జయభాస్కర్ మృదంగం, ఎం. చంద్రకాంత్ ఘటం పై అందించారు.

# మృతదేహాల గుర్తించటానికి టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

మహబూబ్‌నగర్,మార్చి27(ఆర్ఎన్ఎ): దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన



ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్. చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం పాల్గొన్నారు.

# వీణా విద్వాన్ అయ్యగారి శ్యామసుందరంకు ఘన సన్మానం




హైదరాబాద్ మర్చి 2025 ( ఆకెళ్ళ విశ్వనాధ్ ) : ప్రఖ్యాత రాగవర్ధని కల్చరల్ సొసైటీ, ప్రముఖ విజ్ఞాన సమితి సంస్థ ఆనందనగర్, ఖైరతాబాద్, హైదరాబాద్ , హోప్ అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త నిర్వహణలో సూరి వెంకటేశ్వర్లు అధ్యక్షుడు, వి. వి.సుగ్నన్ సెక్రటరీ నేతృత్వంలో గురువు దివంగత మల్లాది బాలవర్ధనమ్మ 25వ వార్షికోత్సవం సందర్భంగా స్మారక కచేరీ కార్యక్రమాన్ని శ్రీ పన్నాలాల్ బన్సిలాల్ కళ్యాణ వేదిక, కమ్యూనిటీ హాల్, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్ లో మంగళవారంనాడు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంమానికి ముఖ్యఅతిథిగా సుప్రసిద్ధ గాయకుడు కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ,హైదరాబాద్ బ్రదర్స్ ఫేమ్ దువ్వూరి రాఘవాచారి హాజరవ్వగా, గౌరవఅతిథులుగా గీత రచయిత, సంగీత స్వరకర్త, కలాగ కృష్ణ మోహన్, నేషనల్ మ్యూజిక్ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. వి. చన్నారావు, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు వీణా విద్వాన్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డ్ గ్రహీత అయ్యగారి శ్యామసుందరంను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి.వి. మోహన కృష్ణ ఇతరులు రచించి కంపోజ్ చేసిన కీర్తనలతో కూడిన సంగీత కచేరీని గాయనీ గాయకులు డి.వి. మోహన కృష్ణ, ఎ.శ్రీదేవి, మాళవిక, డా. కుప్ప శారద, భాస్కరుణి సాయి చరణ్, హరిణి, మైలవరపు గౌతమ శర్మ, పి.శ్యామ సుందర్, పి.ఎస్.కె. రామకాంత్, మాస్టర్ మయూఖ్, నాగ సునీత, ఎస్. రవిశంకర్ ఠాగూర్ సుమధురంగా, శ్రావణానందకరంగా ఆలపించి సంగీత ప్రియులను ప్రేక్షకులను అలరించారు. వీరికి వాయిద్య సహకారం ఆర్. దినకర్ వయోలిన్, పి. జయభాస్కర్ మృదంగం, ఎం. చంద్రకాంత్ ఘటం పై అందించారు. కార్యక్రమానికి డి వి. మోహన్ కృష్ణ వందన సమర్పణ చేశారు.

# కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

## ఏప్రిల్ 1 నుంచి ప్రారంభానికి ఆదేశాలు

హైదరాబాద్,మార్చి27 :కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు-చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ- పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

# అవయవదానంతో ఎందరి జీవితాల్లో వెలుగులు : కేటీఆర్

హైదరాబాద్,మార్చి27 : అవయవదానంతో ఎందరో జీవితాలతో వెలుగు నింపవచ్చునని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. పిల్లలకు అవయవదానంపై చిన్ననాటి నుంచే అవగాహన కల్పించడంతోపాటు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తే రాబోయే కాలంలో మంచిఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. అవయవదానానికి తాను సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో అవయవదానం బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ శాసనసభలో ప్రవేశపెట్టారు. బిల్లుపై జరిగిన చర్చలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవయవ దానానికి తాను సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ప్రజాప్రతినిధులు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. నియోజకవర్గాల్లోనూ అవయవదానంపై చైతన్యం తేవాలని చెప్పారు. ప్రజలకు అవయవదానంపై అవగాహన కల్పించాలని తెలిపారు. సభ్యులు ముందుకు వస్తే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దామన్నారు. అవయవదానంపై మొదటి సంతకం తానే చేస్తానని వెల్లడించారు. అవయవదానం గొప్ప మానవీయ చర్య అని, మరింత మందికి జీవితాన్నిస్తుందని పేర్కొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి
### - శ్రీదేవి యాదవ్



కాప్రా/కీసర, మార్చి27(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యావపురం రవి, మొగిలి కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్లు, నిర్వహణ, పునర్నిర్మాణ పనులు, అంతర్గత రోడ్లలో ఏర్పడిన పాట్ హోల్స్ పనులను చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. నాగార్జున నగర్ కాలనీకి ఎంతో చేశాము ఇంకా చేస్తామని అన్నారు. దశలవారీగా కాలనీ అభివృద్ధి తోడ్పాటును ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ నాగిల్ల బాల్రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభు గౌడ్, గద్దల క్రాంతి, ఎన్ ఎన్ కాలనీ ఉపాధ్యక్షులు బైరంకొండ గోపాల్ యాదవ్, సహాయ కోశాధికారి సాయి వివేక్, సంయుక్త కార్యదర్శులు శ్రీశైలం, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత
## - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 27 ( విజన్ ఆంధ్ర ): ధాన్యం కొనుగోలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, పెట్రోల్ బంకుల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి సెర్ఫ్ సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓ, సెర్ఫ్ అధికారులతో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ కె పి ద్వారా రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన పెండింగ్ లో ఉన్న కమిషన్ ను సమీక్షించాలని, కమిషన్ మొత్తాన్ని 10% జిల్లా సమాఖ్యలు, 90% గ్రామ సమస్యలకు వెళ్లే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగుల సమీకరణ చేయాలని , భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో మహిళ సంఘాల ద్వారా గోడౌన్లతో పాటు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటివి ఆలోచిస్తున్నందున ధాన్యం కొనుగోలులో స్వయం సహాయక మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. యుడిఐడి నంబర్లు, సదరం క్యాంపుల నిర్వహణకు సంబంధించి స్లాట్ పెండింగ్లో ఉన్న జిల్లాలు తక్షణమే స్లాట్ ఇవ్వాలని, సదరం క్యాంపుల నిర్వహణకు ఆసుపత్రులలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని, సదరం క్యాంపులు డేటాను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు మంచి డేటా ఎంట్రీ ఆపరేటర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సదరం క్యాంపుల లో మౌలిక సదుపాయాలతో పాటు, పౌర సదుపాయాలను పెంచాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో తీసివేయడం భాగస్వామికి అర్హత ఉన్నట్లయితే పెన్షన్ మంజూరి చేయడం, ఒక కుటుంబంలో ఒకరికే వృద్ధాప్య పింఛన్ ఉండేలా చూడడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడం వంటివి ఎంపీడీవోల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. చనిపోయిన కేసుల విషయంలో పూర్తిగా పరిశీలన చేసిన తర్వాతే నిర్ధారణకు రావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తో పాటు,వారి ఆదాయ మార్గాలు పెంచుకునే విధంగా ప్రైవేట్ ఆర్డర్లపై దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్ కుట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఆరుగురు మాస్టర్ ట్రైనర్లను గుర్తించడం జరిగిందని వీరు మండల స్థాయి లో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ప్రతి జిల్లా , నియోజక వర్గ, మండల కేంద్రాలలో పెట్రోల్ బంక్ లను నిర్వహించాలని ఆలోచిస్తున్నందున జిల్లా స్థాయిలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించినట్టే, మండల, నియోజకవర్గాల స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ పెట్రోల్ బంకుల వద్ద రెస్టారెంట్ ,మాల్స్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇందిరా మహిళా శక్తి బజార్ వంటి వాటిని నిర్వహించేందుకు ఆస్కారం ఉందన్నారు. సాధారణ జీవిత బీమా, ప్రమాద బీమాల పై ఆయన సమీక్షించారు. సెర్ఫ్ సీఈవో దివ్య వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 128 సెంటర్లలో ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 34 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గన్ని బ్యాగులు సరిపడ అందుబాటులో ఉన్నాయని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్ ,సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సరోజ, మోహన్ బాబు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు విజయవంతం

**రాష్ట్ర కమిటీ ఏర్పాటు అధ్యక్షులుగా భాగం హేమంత రావు, ప్రధాన కార్యదర్శిగా పశ్యపద్మ**
**రెండు లక్షల రుణమాఫీ అమలుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి**
**ఏప్రిల్ 8వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు**







నిజామాబాద్ మార్చ్ 27 :( విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు విజయవంతంగా పూర్తయ్యాయని నిజామాబాదులో రాష్ట్ర మహాసభలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, మాజీ శాసనసభ్యులు ఉజ్జయిని యాదగిరిరావులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తృతీయ మహాసభలు మార్చి 25 26, 27 తేదీలలో నిజామాబాద్ జిల్లాలో విజయవంతంగా ముగిసాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు ఈ రిపోర్టుపై 32 మంది చర్చలలో పాల్గొన్నారు. నివేదిక ఏకగ్రీవంగా ఆమోదించబడింది. 14 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. 109 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు అయింది. అధ్యక్షా ప్రధాన కార్యదర్శితో పాటు 21 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్స్గా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులుగా భాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శిగా పశ్యపద్మ తిరిగి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఉజ్జిని యాదగిరిరావు, కంజర భూమయ్య, కొప్పోజు సూర్యనారాయణ, కొల్లూరు రాజయ్య, దొండపాటి రమేశ్,వి. ఎస్ ప్రసాద్ శాస్త్రి, ప్రభు లింగం, నెట్టెం నారాయణ, మిడకంటి వెంకట్ రెడ్డి, బొల్లు ప్రసాద్ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా వర్ల వెంకటయ్య, కంబాల శ్రీనివాస్ , చంద్ర నరేంద్ర కుమార్ , చిలక దేవి దాస్ , దేవ భక్తుని సంధ్య , కోశాధికారిగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్లోఎన్నికల సందర్భంగా రాష్ట్ర పాలకులు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయటానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయాల ముందు ఏప్రిల్ 8వ తారీఖున ధర్నాలు నిర్వహించాలి అని పిలుపునివ్వడం జరిగింది.

మూడవరోజు మహాసభలను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశపద్మలు మాట్లాడుతూ... నిజామాబాదులో రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు గొప్పగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి మహాసభల వల్ల రైతు సమస్యలు చర్చించడంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందన్నారు. రైతులు అభివృద్ధి చెందాలంటే, రైతు శాస్త్ర సాంకేతికతను ఉపయోగించుకొని వ్యవసాయం చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. మహాసభలకు మహిళ రైతులను కూడా హాజరయ్యేలా చేయడం ద్వారా వ్యవసాయంలో లాభాలు సాధ్యమవుతాయని పిలుపు నిచ్చారు. రైతులకు ఉపయోగపడే పలు సూచనలను చేశారు. గ్రామ, మండల స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆ కమిటీల ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు వద్దకు వెళ్లి వారి తో మాట్లాడితే వారికి ఇలాంటి సమస్యలు ఉన్నాయో ? వాటిని ఎలా తీర్చగలమో అర్థమవుతుందని, క్షేత్రస్థాయిలో తిరిగి రైతుల సమస్యలపై ఉద్యమించాలని జిల్లా నాయకులకు సూచించారు.

మహాసభ ఆమోదించిన తీర్మానాలు

హైదరాబాద్ చుట్టూ ప్రక్కల గ్రామాల్లో 111 జీఓని ఎత్తి వేయాలని తీర్మానించారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు చట్టబద్ధత చేయాలని, కౌలు రైతులకు రైతు భరోసా, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలకు సాగునీరు కల్పించాలని, రాష్ట్రంలోని, పోడు భూములకు, సాదా బైనామా దరఖాస్తు దారులకు పట్టాలు ఇవ్వాలని, పంటలకు పంటల బీమా పథకం ఏర్పాటు చేసి, రైతులు పండించిన పంటల నిల్వకు గోదాములు నియమించాలని, మహబూబాబాద్ జిల్లాలో ఎర్రచందనం మార్కెట్ సౌకర్యం కల్పించాలి. ములుగు జిల్లాలో నకిలీ విత్తవాలు, జన్యు మార్పిడి విత్తనాలు వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం కల్పించాలని, రైతు పండంచిన వరి ధాన్యాన్ని మార్కెట్ లో అమ్మడం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధాన్యం ఉత్పత్తి దారుల సంఘం ను రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయాలని, బైంసా మండలం రంగారావు ప్రాజెక్ట్ ద్వారా గూడెం గ్రామంలో 450 కుటుంబాలు ముంపుకు గురువుతున్నారు వారికి నష్ట పరిహారం అందించాలని, జనగారం జిల్లాలో సనాబుపేట రిజర్వాయర్ ద్వార యాదాద్రి జిల్లా గుట్ట గంధమల్ల రిజర్వాయర్ లో పనులు పూర్తి చేయాలని, సాగు నీరు అందించాలని, ఎస్ ఎల్ బి సొరంగం పూర్తి చేయాలి. బ్రహ్మం వెల్లెల్లి ప్రాజెక్టును కృష్ణ పురం వరకు కాల్వలు ఏర్పాటు చేయాలి. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. యాదాద్రి పవర్ ప్లాంట్ భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. వాజేడు మండలంలో రైతులకు సమ్మక్క సారక్క బ్యారేజీ ద్వారా సాగునీరు అందించాలి. మహిళా రైతులకు పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ పట్టు పరిశ్రమ పుట్టగొడుగుల పరిశ్రమ వీటికి 90 శాతం సబ్సిడీ ఇచ్చి మహిళా రైతులను ప్రోత్సహించాలని ఈ మహాసభ తీర్మానించారు. 55 సంవత్సరాలు నిండిన రైతులకు 10. వేలు రూపాయల పెన్షన్ అందించి, ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, ఎకరానికి రెండు లక్షల పంట రుణం ఇవ్వాలని తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి సుధాకర్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య, ఏ ఐ ఎస్ ఎఫ్ రఘు రాం, వివిధ జిల్లాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



కాప్రా/కీసర,మార్చి 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులు బుధవారం నాడు నిర్వహించిన సమావేశంలో ప్రతిజ్ఞ చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డి. బూమ్ రెడ్డి, చెప్యాలా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ... రెడ్డి కాలనీ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులతో కలిసి కృషి చేస్తామన్నారు. కాలనీలో ప్రధానంగా మురుగు కాలువ అవుట్లెట్ సమస్యపై దృష్టి సారిస్తామన్నారు. కాలనీ నివాసుల అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను కాలనీవాసులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు డి బూమ్ రెడ్డి, చెప్యాలా వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా బి సుదర్శన్, కోశాధికారిగా వి జీవన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎ. వెల్మారెడ్డి, ఎన్నికల అధికారులు కె. కృష్ణారెడ్డి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, బలరాం రెడ్డి, ప్రతినిధులు చెప్యాలా సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నర్సిరెడ్డి, వై. కృష్ణారెడ్డి, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### బాప్టిస్ట్ చర్చ్ లో పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక దేహం

సికింద్రాబాద్: ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ భౌతిక కాయాన్ని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో సందర్శకుల అభిమానుల సందర్శనార్థం ఉంచారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ కు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పాస్టర్లు తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ లోకానికి తీరని లోటని అన్నారు. అనుమానాస్పద స్థితిలో ఆయన మృతి చెందడం క్రైస్తవ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. కొంతమంది మతోన్మాద శక్తులు ఆయనను హతమార్చాయని ఆరోపించారు. సువార్త చెప్పేందుకు వెళ్తున్న ఆయనపై దాడి చేసి హతమార్చి రహదారి ప్రమాదంగా చిత్రీకరించారని ఆరోపించారు.


# షాబాద్ పోలీస్ స్టేషన్‌ను సైబరాబాద్ సీపీ ఆకస్మిక తనిఖీ

**- పెండింగ్ కేసులు వుండకూడదు**
**- ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి వుండాలి**
**- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి**



షాబాద్:మార్చ్ 27(విజన్ ఆంధ్ర): షాబాద్ పోలీసు స్టేషన్‌ను సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాశ్ మహంతి గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ఫైల్స్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. డ్రగ్స్,గంజాయి విక్రయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని,అందరూ సీరియస్‌గా పనిచేయాలని, అనుమానిత ప్రాంతాలు,వ్యక్తులపై నిఘా వేసి ఉంచాలని పోలీసులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండొద్దన్నారు. పోలీస్ స్టేషన్లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరా లను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పరిధిలో నమోదైన కేసులను కేసులకు సంబంధించిన ఫైలను రికార్డులను పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సాంకేతిక పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఫంక్షన్ వర్టికల్ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీసులు ప్రజలు మన్ననలు పొందేల విధులు నిర్వహించాలని మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి సి హెచ్ శ్రీనివాస్,చేవెళ్ళ ఏ సి పి. కిషన్, స్థానిక షాబాద్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి,స్థానిక ఎస్సై రమేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# నిశ్చితార్థం అయిన తర్వాత బట్టతల ఉందని పెళ్లికి నిరాకరణ
## మనస్తాపంతో యువకుడి బలవన్మరణం



హైదరాబాద్,మార్చి27 : నిశ్చితార్థం అయిన తర్వాత పెళ్లికి యువతి నిరాకరించడంతో యువకుడు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఈ విషాదకర ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. గుజరాత్‌కు చెందిన ప్రకాష్‌మాల్ దంపతులకు ఇద్దరు కుమారులు.. వీరిలో చిన్న కుమారుడు పురోహిత్ కిషోర్ ఎంబీబీఎస్ డాక్టర్‌గా అల్వాల్ బస్తీ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు.. ఈ క్రమంలోనే.. కిషోర్‌కు కొన్నిరోజుల కిందట ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది. అంతా బాగానే ఉందనుకున్న క్రమంలోనే.. కిషోర్ కు బట్టతల ఉండడం, ఇతర కారణాల వల్ల ఆ అమ్మాయి అతనితో పెళ్లికి నిరాకరించింది.. దీంతో నిశ్చితార్థం అర్థాంతరంగా రద్దయింది. ఆ తర్వాత కిషోర్ కు వివాహం చేసేందుకు కుటుంబసభ్యులు సంబంధాలను చూస్తున్నా కుదరడం లేదు.. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన కిషోర్ బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై ఇంట్లో నుంచి బటయకు వెళ్లాడు.. ఆ తర్వాత బొల్లారం వెళ్లి అక్కడ రైల్వేస్టేషన్ వద్ద వాహనాన్ని ఉంచాడు.. అనంతరం సమీపంలోని క్యావలరీ బ్యారక్ రైల్వేస్టేషన్ ప్రాంతానికి చేరుకున్న కిషోర్.. నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న హుజూర్‌సాహిబ్ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. గుర్తించిన రైలు లోకో పైలెట్.. జీఆర్పీ పోలీసులకు సమాచారాన్ని అందించారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డు చిరునామా ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. కిషోర్ మృతితో కుటుంబంలో విషాదఛాయులు అలుముకున్నాయి..

# విలేకరిపై దాడి చేసిన మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి

**సంగారెడ్డి డిఎస్పి కి వినతి పత్రం:**
**టీయూడబ్లుజె (హెచ్) తెంజు రాష్ట్ర అధ్యక్షుడు**
**విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్**



అందోల్ /సంగారెడ్డి మార్చి 27 : అక్రమ బియ్యం మాఫియా జోగిపేట సాక్షి మీడియా విలేఖరి పై దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దుర్ఘటన జర్నలిజంపై గొడ్డలి వేటని టి యూ డబ్ల్యూ జె (హెచ్ ) తెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తెంజు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జిల్లా యోగానంద రెడ్డి అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి లోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి సత్తయ్య కు అందోల్ జర్నలిస్టుపై జరిగిన హత్యాయత్నం చేసిన నిధులపై చర్యలు తీసుకోవాలని ఆందోల్ జర్నలిస్టుల బృందంతో వినతి పత్రం అందజేశారు. గురువారం నాడు ఆందోల్ మండలం సంగుపేట శివారులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా బులోరా వాహనంలో యదేచ్చగా తరలిస్తున్న దృశ్యాన్ని ఆందోల్ సాక్షి విలేఖరి, వి6 విలేకరి అనిల్ చారిలు చిత్రీకరిస్తుండగా అక్కడికి బియ్యం మాఫియా గుండాలు దానిష్ పటేల్, ఎండి షకిల్, పుట్నాల ఆశం,ఇలియాస్ అనే వ్యక్తులు కార్లో వచ్చి అందులో ఉన్న లాఠీలతో విలేకరిపై మూకుమ్మడి దాడి చేశారని,విచక్షణారహితంగా కొట్టడంతో విలేకరి ఎడమ చెయ్యి విరిగిపోయిందని, ఈ విషయం ఎక్కడైనా చెబితే చంపేస్తామంటూ బెదిరిస్తూ గుండాయిజం ఎలా ఇస్తున్నారని,వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విలేకరుల బృందం వినతిపత్రంలో డిమాండ్ చేశారు. దీనిపై డిఎస్పి సత్తయ్య గౌడ్ సానుకూలంగా స్పందించి నిందితులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోగిపేట విలేకరులు పడిగేల భగత్, హెచ్ ప్రదీప్ గౌడ్, సంజీవ్ కుమార్, కాశీనాథ్, శివ రత్నం, అనిల్ చారి, దిగంబర్, సందీప్ కుమార్, రాజు, మధు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆందోల్ మల్లేశం, దళిత సంఘాల నాయకులు జంగం మహేష్ మొగులయ్య కరుణాకర్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెండ్రోజుల కలెక్టర్ల సదస్సు : క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కార బాధ్యత

అమరావతి,మార్చి27 : రెండ్రోజుల కెలక్టర్ల సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేసవి మంచినీటి ఎద్దడి సహా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. కలెక్టర్లు ప్రధానంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సిఎం చంద్రబాబు సూచించారు. విధానపర నిర్ణయాలను పక్కన పెట్టి సాధారణ సమస్యల విషయంలో తోణ చర్యలకు ఉపక్రమించాలని వారికి దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో ఆదాయం పెంచే విషయాలపైనా వారికి లక్ష్యాలను ఇధించారు. ఖజానాను నింపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లపైన పెడుతోంది. కలెక్టర్ల సదస్సు రెండోరోజైన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ అంశంపైనే ప్రధానంగా దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాల్లో ఆదాయ సముపార్జనకు ఉన్న అవకాశాలను, తీసుకునే చర్యలను వివరించారు. మొండి బకాయిల వసూళ్లలో అవసరమైతే కలెక్టర్లు సంబంధిత శాఖలకు సహకరించాలని, ఈ విషయంలో కఠింసగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు తెలిపింది. గనులకు అనుమతులు, నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు జరుపుతుండడం, ఇసుక తవ్వకాల్లో డీసిల్టేషన్ విధానం వంటి వాటిని కూడా సక్రమంగా అమలు చేసి ఆదాయానికి గండి పడకుండా చూడాలని భావిస్తున్నారు. ఆదాయానికి ఏఐ జిల్లాల్లో ఆదాయం తగ్గకుండా చూసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు వినియోగించుకునే అంశం కూడా చర్చకు వచ్చింది. ఎక్కడ నుంచి ఎంత ఆదాయం రావాల్సి ఉంటుంది, ఎంత వస్తోందన్నది కూడా ఏఐ సహకారంతో గుర్తించవచ్చునని, అందుకే ఈ విధానంపైనా దృష్టి సారించాలని దిశానిర్దేశర చేసినట్లు– తెలిసింది. అదే విధంగా వృత్తి పన్నును పెంచాలన్న ప్రతి పాదనల నేపథ్యంలో జిల్లాలలో కూడా దీనిపై దృష్టి సారించాలని చెప్పినట్లు సమాచారం. ఆస్తి పన్ను వసూళ్లను కూడా సీరియస్ గా తీసుకోవాలని, అవసరమైతే చర్యలకు ఉపక్రమిం చాలని కూడా కలెక్టర్లకు సిఎం సూచించినట్లు తెలిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, వ్యక్తుల నుంచి జిఎస్టి బకాయిలు పెరుగుతున్నాయని, వాటిని పూర్తిగా వసూలు చేసేందుకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో పలు హోటళు రెస్టారెంట్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోకుండా నడుస్తున్నాయని, వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఏడాదిలోగా ఈ దిశలో చర్యలు తీసుకుంటామని పలువురు కలెక్టర్లు హామీ ఇచ్చారు. గనులకు సంబంధించి కూడా దృష్టి పెట్టాలని నిర్ణయించారు.

## ఎండతీవ్రత నేపథ్యంలో ట్రాఫిక్ సిబ్బందికి కూల్ వాటర్ బాటిల్స్, క్యాప్ ల పంపిణీ

### జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, రోడ్లపై విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు జిల్లా ఎస్పీ డీ. జానకి, ట్రాఫిక్ సిబ్బందికి కూల్ వాటర్ బాటిల్స్ మరియు క్యాప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డీ. జానకి, మాట్లాడుతూ, "వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో రోడ్లపై నిరంతరం సేవలు అందించే మా ట్రాఫిక్ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై నిరంతరం విధులు నిర్వర్తించే పోలీసులు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యవసరం. అందుకే, వారికి తగిన రక్షణ కల్పించేందుకు వాటర్ బాటిల్స్ మరియు క్యాప్ లు పంపిణీ చేస్తున్నాం. ఇది వారికి తక్షణ ఉపశమనం కలిగించడమే కాకుండా, డిహైడ్రేషన్ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. భవిష్యత్తులో కూడా మా సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని సదుపాయాలను అందించేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. విధులలో ఉన్న పోలీసుల శ్రేయస్సు కోసం తీసుకుంటున్న ఈ చర్యలు, ప్రజా సేవలో వారి నిబద్ధతను మరింత బలపరిచేలా ఉంటాయని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, బూత్పూర్ సిఐ రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్సై గోపాల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముజ్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ మార్చ్ 26 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ గ్రామీణ మండలం ముజ్గి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బయోమెట్రిక్ హాజరు, ఇన్ పెషేంట్ వార్డు, ఆయుష్ క్లినిక్, డ్రగ్స్ స్టోరూం లను సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు లభిస్తున్న సదుపాయాలపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని, ఆసుపత్రుల్లో సరిపడినన్ని బెడ్లు, మందులు, ఇతర వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. అందిస్తున్న వైద్యచికిత్సలు, మందులను రోజువారీగా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆసుపత్రిలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలోని సౌకర్యాలు, అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రాజేందర్, వైద్యశాఖ అధికారులు శ్రీనివాస్, రవీందర్, తహసీల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కే.పి.ఆర్ గౌతమ్ పాఠశాలలో ముందస్తుగా రంజాన్ వేడుకలు



,సత్తుపల్లి : మార్చి 27(విజన్ ఆంధ్ర)సత్తుపల్లి పట్టణంలోని కే పి ఆర్ గౌతమ్ పాఠశాలలో ముందస్తుగా గురువారం రంజాన్ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, వివిధ వేషధారణలో వారిని అలంకరించి, ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి, వారితో పాల్గొని రంజాన్ వేడుకలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 రోజులుగా ఉపవాసం ఉండి,దీక్ష చేయడం వలన ప్రతి మనిషిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, రంజాన్ పండుగ విశ్వ మానవ కళ్యాణానికి దోహదపడుతుందని, క్రమశిక్షణ,ఆత్మ నియంత్రణ, ధర్మము,త్యాగము,నిష్ట ఓపిక,న్యాయము, మొదలగు పవిత్రమైన గుణములు అలవాడతాయని అన్నారు. అనంతరం పిల్లలకు ఉపాధ్యాయులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు జానీ, షాజిదా,జాన్ బి, బి బి జాన్, నాగూర్ బి, రజియా అనిల్ మరియు చిన్నారులు పాల్గొన్నారు,

## నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి

జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని తహ సీల్దార్ రాజమనోహర్ రెడ్డి అన్నారు. పత్తి విత్తనాల కట్టడిపై బుధవారంరోజున జన్నారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మం దిరంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పోలీస్ పలు శాఖల అధికారులు మండలంలోని ఎరువుల దుకాణదారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ ప్రత్తి విత్తనాలను అమ్మ రాదని అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎరువుల దుకాణదారులు తప్పకుం డా రశీదు ఇవ్వాలని పత్తి విత్తనాలలు, గ్లై ఫోసేట్ గడ్డి మందు ఇతర జిల్లాల నుండి ఇక్కడికి రాకుండా చెక్ పోస్టుల వద్ద నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వ్యవసా య మండల అధికారి సంగీత మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన పత్తి విత్తనాలు వేసుకున్న రైతులు గ్లైఫోసెట్ గడ్డి మందు వాడడం



ములంగా భూసా రం తగ్గి పోవడమే కాకుండా రైతులు క్యాన్సర్ వంటి జబ్బులకు గురౌతరాని అంతేకాకుండా ది గుబడి రాక నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఎస్ఐ బిక్ లాల్, ఆర్ఐలు భానుచందర్ , గంగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు త్రి సంధ్య, అక్రముల్లహ, దివ్య, లవన్ క్రిష్ణ ఎరువుల విక్రయ కేంద్రాల డీలర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల (యూడిఐడి కార్డుల) పంపిణీ కోసం అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు



నిర్మల్ మార్చ్ 26 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్ కుమార్ తో కలిసి జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో యుడిఐడి కార్డులు, ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటు, ప్రమాద బీమా మంజూరు, ఏకరూప దుస్తుల తయారీ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించాం సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులను జారీ చేసేందుకై అర్హుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. యుడిఐడి కార్డులను పొందేందుకై దివ్యాంగులకు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులను పంపిణీ చేసేందుకై, ఎస్ హెచ్ జి సభ్యులచే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, మహిళా శక్తి బజార్ లు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. మహిళా శక్తి బజార్లలో ఆయా జిల్లాలలో స్థానికంగా తయారయ్యే లభ్యమయ్యే వస్తువులను, మహిళా సంఘాలచే తయారు చేయబడిన వస్తువులను ఒక చోటికి చేర్చి విక్రయించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన భీమా డబ్బులను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, యుడిఐడి కార్డుల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నమోదు చేసుకున్న దివ్యాంగులకు సమాచారం అందించి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో యుడిఐడి కార్డుల నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. యూడిఐడి కార్డుల ప్రక్రియపై సందేహాలను తొలగించేందుకు హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. మహిళా శక్తి పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసేందుకై అనువైన స్థలాలను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే ఇందిరా మహిళా బజార్ ఏర్పాటుకు సంబంధించి స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఇందిరా మహిళా బజార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం నుంచి ఐకెపికి అదనపు వరి కొనుగోలు కేంద్రాలను కేటాయించడంతో పాటు సిబ్బందికి శిక్షణను అందించనున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇన్ ఛార్జ్ డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికంను జయించి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చెన్నయ్య



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : నిరుపేద కుటుంబానికి చెందిన ఎం. చెన్నయ్య రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం దూసకల్ గ్రామ వాస్తవ్యులు. తన విద్యాభ్యాసాన్ని వసతిగృహాల్లో ఉంటూ పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నాన్ని ప్రభుత్వ గ్రంథాలయంలో కొనసాగించి నాలుగు (గురుకులాలలో టీజీటీ, పీజీటీ, జేఎల్, టీజీపీఎస్సీ జేఎల్ తెలుగు) ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉద్యోగార్థులకు ఆదర్శంగా నిలిచారు. ప్రస్తుతం మహబూబ్ నగర్ లోని ఎం వి ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు ఆధ్యాపకులుగా నియమితులయ్యారు. ఈ విజయం పట్ల బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఎం పి వద్దిరాజుకి టియుడబ్ల్యుజె (ఐజెయు) ధన్యవాదాలు

ఖమ్మం , మార్చ్ 27 (విజన్ ఆంధ్ర )జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసే రైల్వే రాయితీ పాస్ లను పున:రుద్దరించాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గురువారం రాజ్యసభలో ప్రస్తావించినందుకు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా కమిటి ఒక ప్ర కటనలో ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపింది. కరోనా మహమ్మరి సోకకముందు అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైలు లో ప్రయాణిస్తే 50శాతం రాయితీ ఉండేది. కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వే రాయితీ పాస్ లను జారీ చేసే పక్రియను నిలిపివేసింది. దీనిని పున:రుద్దరించాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యుజె (ఐజెయు ) గత అయిదేళ్ళుగా పలు మార్లు ఎంపి లకు విజ్ఞప్తి చేసంది. రాజ్యసభసభ్యులు వద్దిరాజు తోపాటు రేణుకచౌదరి,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ,జిల్లాకు విచ్చేసిన మెదక్ ఎంపి రఘునందన రావు కు సైతం కలిసి విన్నవించడం జరిగింది. అయితే ఈవిషయాన్ని గురువారం రాజ్యసభలో ప్రస్తావించడంతో పాటు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి ప్రత్యేకంగా విన్నవించిన వద్దిరాజు రవిచంద్రకు టియుడబ్ల్యుజె (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు.

## సెర్ఫ్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) సెర్ఫ్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ తెలిపారు గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపిలకు పెండింగ్ కమీషన్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వయంగా సహాయక మహిళా సంఘాలకు ప్రైవేటు ఆర్డర్లు సైతం స్టిచింగ్ చేపట్టాలని సూచించారు. నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిటమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యాసంగి ధాన్యం కొనుగోలుకు ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపిలకు కేటాయించాలని తెలిపారు. ధాన్యం దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నూతన కేంద్రాలు ఏర్పాటు సైతం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణకు మహిళా సంఘాలకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు



ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేస్తామని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న వృద్దులు మరణిస్తే అర్హతను బట్టి జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి పింఛన్లు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని, వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసి పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్స్ పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్స్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని సూచించారు. నియోజకవర్గ, మండల కేంద్రాలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా రద్దీగా ఉండే విధంగా చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి లబ్ధిదారులకు సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద, సాధారణ భీమా అమలు అవుతుందో పరిశీలించి లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ లో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ ను ఆదేశించారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉన్న వివరాలు అందచేయాలని సంబంధిత అదికారులను అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్డిఓ నర్సింహులు,ఎల్.డి.ఎం.భాస్కర్,అదనపు డి.అర్.డి. ఓ జోజప్ప ,సి.ఎం. ఓ బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా వర్తింపు

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్, జిల్లా ప్రతినిధి మార్చ్ 27 :( విజన్ ఆంధ్ర ) రాష్ట్రంలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం లోన్ బీమా, ప్రమాద బీమా సౌకర్యాన్ని వర్తింపజేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. గురువారం సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తో కలిసి పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సందర్భంగా బీమా పథకాల గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత జిల్లా అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. బీమా సదుపాయం వివరాలను స్వయం సహాయక సంఘాల సభ్యులందరికి తెలియజేయాలని, చనిపోయిన సభ్యుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సెర్ప్, మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లోన్ బీమా, ప్రమాద బీమా వివరాలను, వాటి ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు. లిలోన్ బీమాలి : స్వయం సహాయక సంఘం సభ్యులుగా ఉండి (18 60 సంవత్సరాలు) బ్యాంకు లోన్ తీసుకొని సహజ మరణం పొందినట్లయితే, అట్టి మహిళ మరణించిన తర్వాత చెల్లించవలసిన అప్పు నిల్వ మొత్తాన్ని వారి తరపున ప్రభుత్వమే బ్యాంకుకు చెల్లిస్తుందన్నారు. ఇట్టి మొత్తం 2 లక్షలకు మించకుండా చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఈ బీమాకు సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భీమా సంస్థకు చెల్లించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. లిప్రమాద బీమాలి : స్వయం సహాయక సంఘం సభ్యులుగా ఉండి ప్రమాదవశాత్తు మరణించినట్లయితే లోన్ బీమా క్రింద రూ. 10 లక్షల ఇన్సూరెన్సు మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎవరైనా ప్రమాదం జరిగి శాశ్వత వైకల్యానికి గురైతే రూ.10 లక్షలు, యాభై శాతం వైకల్యం సంభవించినట్లయితే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ మొత్తాన్ని చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ రెండు బీమా సౌకర్యాలు గత సంవత్సరం 2024 మార్చి 14 వ తేదీ నుండి అమలులోకి వచ్చాయని తెలిపారు. ఈ బీమా పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇటీవలి కాలంలో మరణించిన స్వయం సహాయక సంఘాల సభ్యుల వివరాలను ఆన్ లైన్లో నమోదు చేయడంతో పాటు చనిపోయిన సభ్యుల క్లెయిమ్ డాక్యుమెంట్స్ ను వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. బీమా పథకాల ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని డీఆర్డీఓ సాయాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు సూచించారు.

## సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ



జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : సీనియర్ సిటీజన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. బుధవారం రోజన జన్నారంమండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధికిచెందిన అక్కపెల్లిగూడ ప్రభుత్వ పాఠశాలలో తె లంగాణ సీనియర్ సిటిజన్స్ మండల శాఖ ఆధ్వ ర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు సి భాస్కర్ రాజు, మండల అధ్యక్షులు లెక్కల మల్లయ్య, ట్రిబునలు మెంబర్ అన్నే కాంతామణి , అన్నం నరసయ్యలు విద్యార్థులకు క్రీడా పరికరాలు, కంపాక్స్ బాక్సుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లలు పెద్దలను గౌరవిం చే అలవాటు చేసుకోవాలని సూచిస్తూ విద్యార్థులు పట్టుదలతో చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ , ఉపాధ్యాయు ల బృందం కలసి సీనియర్ సిటిజన్స్ ను శాలువల తో సన్మానించినారు.

## మోటార్ వాహన చట్టం అనుసరించి వాహనాలు నడపాలి

### – జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి. రజని




వనపర్తి జిల్లా మార్చి 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మోటార్ వాహన చట్టం అనుసరిస్తూ అన్ని జాగ్రత్తలను పాటిస్తూ వాహనాలను నడపాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు గురువారం వనపర్తి మండలంలో చందాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు మైనర్లకు నడపడానికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు మైనర్లు వాహనాలు నడిపినప్పుడు జరిగిన ప్రమాదంలో ఇతరులు మరణిస్తే యజమానులపై హత్య కేసులు నమోదవుతాయని తెలియజేశారు జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో , విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు మరియు కార్యక్రమము ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

### – జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా మార్చి 27 (విజన్ అంద్ర ప్రతినిధి) మహిళా సాధికారత, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలు జిల్లాలో వంద శాతం విజయవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం సీఈఓ, సెర్ప్ దివ్య దేవరాజన్, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యుబిఐడి సదరం, భర్త/భార్య చనిపోయిన వారికి వృద్ధాప్య పెన్షన్ అమలు, శాశ్వత వలసలు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, ఎస్.హెచ్‌జి గ్రూపుల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టడం, జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు, ఆర్‌సెటి పనులు వేగవంతం చేయడం, ఎస్.హెచ్‌జి గ్రూపులకు రుణ బీమా మరియు మరణ బీమా సదుపాయం అమలు అనే అంశాలపై. జిల్లా కలెక్టర్లతో చర్చించి తగు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ వనపర్తి జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న అన్ని పథకాలు పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి., జడ్పి సి. ఈ.ఒ ను సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఐ.కే.పి సభ్యులకు అత్యధికంగా కొనుగోలు కేంద్రాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఒక గోదాం, రైస్ మిల్లు ఏర్పాటు చేసే విధంగా మహిళా సంఘాలకు ప్రోత్సహించాలని చెప్పారు. జిల్లాలో మహిళల ద్వారా ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం కేటాయించి అది త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని



సూచించారు. ఇప్పటికే మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫారం కుట్టేందుకు ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని, జూన్ 2 నాటికి ఒక జత యూనిఫారం కుట్టి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిర మహిళా శక్తి బజార్ ఏర్పాటు జిల్లాలో ఇందిరా మహిళా శక్తి బజారు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉత్పత్తి అయ్యే లేదా జిల్లాకు బ్రాండ్ పేరు ఉన్న వస్తువులు ఈ మహిళా బజారులో అమ్మే విధంగా మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ స్థానంలో యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు ఇచ్చే విధంగా సదరం స్లాట్ లు ఏర్పాటు చేసి దివ్యాంగులు అందరికీ యు.బి. ఐ.డి కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్ర సామగ్రి కావాలంటే మెడికల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. నైపుణ్య వంతులైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. వృద్ధాప్య పింఛన్లు నిరుపేద కుటుంబంలోని 57 సంవత్సరాల వయసు దాటిన వారికి ఒకరికి వృద్ధాప్య పింఛను ఇవ్వడం జరుగుతుందనీ, వారికి భర్త గాని భార్య గాని చనిపోతే భర్త లేదా భార్యకు వృద్ధాప్య పింఛను బదలాయించాలని ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామం, మండలం వారీగా చనిపోయిన వృద్ధాప్య పింఛను దారుల నివేదిక తెప్పించుకోవాలని సూచించారు. అదేవిధంగా మూడు నెలల కంటే ఎక్కువ కాలం పింఛను తీసుకోకుండా శాశ్వత వలస పోయిన వారి వివరాలు సేకరించాలని సూచించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఈ పథకం కింద స్వయం సహాయక సంఘంలో ఉన్న సభ్యుల కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే రూ. 20,000 లు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, వనపర్తి జిల్లాలో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రుణ భీమా, ప్రమాద భీమా ఈ పథకం కింద స్వయం సహాయక సభ్యురాలు ప్రమాద వశాత్తూ మరణించిన లేక శాశ్వత అంగ వైకల్యం పొందిన రూ. 10 లక్షల భీమా అందించడం జరుగుతుందని, జిల్లాలో ఎవరైనా సభ్యురాలు ప్రమాద వశాస్తు మరణిస్తే వారికి భీమా సౌకర్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణ ఇవ్వడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (%వీశీ=ఐ%) ద్వారా ఇది ప్రారంభించబడినది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్పాన్సర్ బ్యాంకుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే ఈ సంస్థను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. గ్రామీణ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని వ్యవస్థాపకులుగా మార్చవచ్చన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. గ్రామీణాభివృద్ధి శాఖ ఉమాదేవి, డి.పి.యం అరుణ, ఎల్.డి యం కౌశల్ కిషోర్ పాండే, డి. ఈ. ఒ మొహమ్మద్ గని తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుబడి అధికంగా వచ్చే అవకాశం

### సెర్ఫ్ లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.

భూపాలపల్లి జిల్లా 27 మార్చి (విజన్ ఆంధ్ర)గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల పై సెర్ప్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకెపిలకు పెండింగ్ కమీషన్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వయంగా సహాయక మహిళా సంఘాలకు ప్రైవేటు ఆర్డర్లు సైతం స్టిచింగ్ చేపట్టాలని సూచించారు. నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిటమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యాసంగి ధాన్యం కొనుగోలుకు ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపిలకు కేటాయించాలని తెలిపారు. ధాన్యం దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నూతన కేంద్రాలు ఏర్పాటు సైతం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణకు మహిళా సంఘాలకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ



ప్రారంభించాలని, నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేస్తామని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న వృద్దులు మరణిస్తే అర్హతను బట్టి జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు. డిఆర్డీఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి పింఛన్లు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని, వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసి పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్స్ పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్స్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని సూచించారు. నియోజకవర్గ, మండల కేంద్రాలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా రద్దీగా ఉండే విధంగా చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి లబ్ధిదారులకు సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద, సాధారణ భీమా అమలు అవుతుందో పరిశీలించి లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ లో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉన్న వివరాలు అందచేయాలని సంబంధిత అదికారులను అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాములు, డిఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ టాపర్ కు పది వేల చెక్ అందజేసిన మహర్షి డిగ్రీ కాలేజ్ మేనేజ్మెంట్..

### ఎంజీయూ మూడో సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించిన యాకమ్మ

### విద్యార్థుల ప్రతిభకు మరింత ప్రోత్సాహం అందిస్తాం- మహర్షి డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్



సూర్యాపేట మార్చి 27:(విజన్ ఆంధ్ర)ఉత్తమ ప్రతిభను కనబరిచే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తామని మహర్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించి యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన కళాశాల విద్యార్థిని యాకమ్మకు రూ. 10వేల చెక్కును అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ సెమిస్టర్ లో నైనా 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, రూ. 10వేలు అందజేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. గతంలో తాము ప్రకటించిన విధంగానే 10కి 10 జీపీఏ సాధించిన యాకమ్మకు పదివేల రూపాయల చెక్కును అందజేసినట్లు తెలిపారు. చదువులో ప్రతిభను కనబరిచే విద్యార్థులకు తాము అండగా ఉంటూ మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లౌకికవాదం ప్రమాదంలో పడింది

### డాక్టర్ షేక్ రెహానా బేగం, నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, మార్చి 27 (విజన్ ఆంధ్ర)దేశంలో %దీజీూ% పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశ విశిష్టతకు నిదర్శనంగా వున్న లౌకికవాదం ప్రమాదంలో పడింది అని %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నగర ప్రముఖ డాక్టర్ షేక్ రెహానా బేగం ఆందోళన వ్యక్తం చేశారు . %జూవీ% పార్టీ ఖమ్మం వన్ టౌన్ పరిధిలోని 23వ డివిజన్ లో రంజాన్ సందర్భంగా పెద్ద ఎత్తున తోఫాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాల టెక్నాలజీ, సైన్స్ సహాయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళుంటే బీజేపీ పాలనాలోని భారత దేశం మాత్రం మతం, కులం పేరుతో దేశాన్ని భ్రష్టు పట్టించే పనిలో బీజేపీ నాయకులు తలమునకలై ఉన్నారు అని ఆరోపించారు. కరోనా సమయంలో పేద ప్రజలను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం ఉచితంగా అన్ని నిత్యావసర వస్తువులు అందజేశారు అని కానీ మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ చేసే పనిలో వుంది అని ఆరోపించారు. లౌకికవాద భారతదేశాన్ని ఒక మతోన్మాద దేశంగా మార్చడానికి బీజేపీ, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అని దేశ ప్రజలు వీరి ఆగడాలపై జాగ్రత్తగా వుండాల్సిన అవసరం కనిపిస్తోందని అని తెలిపారు. వేల సంవత్సరాల నుండి భారత



దేశంలో అన్ని మతాల వారు భాయ్ భాయ్ గా కలిసి వున్నారని కానీ ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వచ్చాన తర్వాత మత ఘర్షణలు బాగా పెరిగాయి అని విమర్శించారు. రాబోయే కాలంలో దేశాన్ని ఐక్యంగా వుంచి లౌకిక ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకొనిపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు %ఝ% జబ్బర్, %ూఖ% మీరా సాహిబ్, వన్ టౌన్ కార్యదర్శి %ూఖ% నాగులు మీరా, నాయకులు తంగిరాల శ్రీకాంత్, హరిష్ , బేగం, అజితా, రవి, నాగేశ్వరరావు, సుధాకర్, జగన్ మోహన్ రావు, సత్తార్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## బెట్టింగ్, గంజాయి నియంత్రణ పై నిఘా ఉంచాలి



సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మార్చ్ 27సిద్దిపేట: క్రికెట్ బెట్టింగ్స్, గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణచివేయాలని పోలీసు కమిషనర్ డా. అనురాధ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు కమిషనరేట్ లో పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్దిపేట ఏసీపీ మధు, ఇన్ స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్ లను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతర ంసీపీమాట్లాడుతూ..కేసు నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేయాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యనుపరిష్కరించాలన్నారు. బిఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రావాలి వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీఆర్బీ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బీ ఇన్ స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో క్రైస్తవులకు రక్షణ కరువు..

### పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం బాధాకరం

### నిష్పక్షంగా విచారణ జరగాలి

### కావాలనే తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవుల మీద వివక్ష చూపుతున్నారు

### సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్

సూర్యాపేట మార్చి 27:(విజన్ ఆంధ్ర)దేశంలో క్రైస్తవులందరికీ రక్షణ కరువు అయిందని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్ అన్నారు. గురువారం స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ విగ్రహం దగ్గర సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కోశాధికారి సామ్యూల్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమములలో వారు పాల్గొని మాట్లాడారు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ మత పెద్దలు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై పలు అనుమానాలు ఉన్నాయని, ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని. తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీల పై దాడులు, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణాన్ని ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ ఒంటి మీద ఎక్కడ యాక్సిడెంట్ గాయాలు కాకుండా ఎవరో హింసించిన విధంగా గాయాలు ఉన్నాయని అయిన కావాలనే అక్కడి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఉదయం ఘటన జరిగితే రాత్రి 8.30 వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని వివరించారు. అక్కడి ఎన్డీఏ కూటమి ఎవరి సంతోషం కోసం క్రైస్తవుల హత్యలను ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు. నిష్పాక్షపాతంగా రాజకీయ ఒత్తిడి లేకుండా విచాణ జరగాలని లేదంటే ఏదైనా దర్యాప్తు సంస్థకు ఈ కేసును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మైనారిటీ నాయకులు పి పూర్ణ శశి కాంత్, జిల్లా కోశాధికారి పూజర్ల సామెల్ కిరణ్, జిల్లా సలహాదారి ధరావత్ లాజర్ నాయక్, కోశాధికారి జె వై.వి రమేష్ బాబు, నియోజకవర్గ సలహాదారి జై అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు జలగం పీటర్ బాబు, కోశాధికారి పేరాల రాజరత్నం, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు జి సొలోమోను రాజు, ఆత్మకూరు అధ్యక్షులు కోట సామ్సన్, చివ్వెంల మండల అధ్యక్షులు పెరిక దాస్, పెనపాడు మండల అధ్యక్షులు కంటే పంగు ఇమాన్యుల్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు ఎజ్రా, నియోజకవర్గ సహాయ కార్యదర్శి నిమ్మన గుంటి జీవరత్నం ఏలియా, మీడియా కన్వీనర్ మచ్చ ఏసు పాదం, నత్తనేలు జాన్ పాల్, జి రవి నాయక్, ప్రధాన కర్నే మని దాస్, కార్యదర్శి కలకొండ పౌలు, మచ్చ రాబర్ట్, జాక్సన్ భాను ప్రసాద్, ఎద్దు రామకృష్ణ, పల్లేటి హరీష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతి జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన పట్టా భూమి కలిగిన రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమ్మతి తెలిపిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే విడతలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం ద్వారా తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. దుద్యాల మండలం, హకీంపేటలో పట్టా భూమి కలిగిన 32 మంది రైతులు 29 ఎకరాల భూమిని పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 5 కోట్ల 80 లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్, జి సెక్షన్ సూపరింటెండెంట్ నఫీస్ ఫాతిమా, టీ ఎస్ ఐ ఐ సి అసిస్టెంట్ మేనేజర్ అనురాధ, సిబ్బంది తదితరులు ఉన్నారు..



## బాబు జగ్జీవన్ రావ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు 5.14 నిర్వహించే కార్యక్రమం పై దళిత సంఘాలతో అదనపు కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 27 మార్చి గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో వచ్చే నేల ఏప్రిల్-5 వ తేదీన బాబు జగ్జీవన్ రావు మరియు ఏప్రిల్-14 వ తేదీన డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వర్తించే కార్యక్రమాలపై జిల్లాలోని వివిధ దళిత సంఘాల నాయకులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భరత జాతికి ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్ రావు మరియు డా" బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల లను జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపాలని తెలిపారు. ఈ ఉత్సవాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కో జయంతికి లక్ష రూపాయల గ్రాంట్ ను మంజూరు చేయడం జరిగిందని జిల్లా కేంద్రంలోనే సభలు నిర్వహించి అక్కడికే జిల్లా ప్రముఖులను అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ జయంతి వేడుకలను జరపాలని అధికారులకు తెలిపారు. ఈ మహోన్నతమైన వ్యక్తుల జయంతి ఉత్సవాలలో కులాల అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల పాత్ర అత్యంత ముఖ్యమైనవి. ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరికీ తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.దళిత సంఘాల నాయకుల సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుద్ధిచేసి ఆ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ శుభ్రపరిచే బాధ్యతలను తీసుకుంటారని తెలిపారు. మహనీయుల చరిత్రలను నేటి తరం యువతకు తెలిపేలాగా ఉత్సవాలు నిర్వహించేలా చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి యం డి. హమీద్, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్థంతరంగా నిలుపుదల చేసిన గెజిటెడ్ ప్రధానో పాధ్యాయు(జిహెచ్ఎం)లకు ప్రమోషన్స్ ఇప్పించాలి

**ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి కి, అడిషనల్ డైరెక్టర్ లకు ఆస్పెరెంట్స్ వినతి పత్రం అందజేత...**




నిజామాబాద్,మార్చి 27: (విజన్ ఆంధ్ర)పాఠశాల విద్యా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అర్థం తరంగా నిలుపుదల చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యా యు(జిహెచ్ఎం)లకు ప్రమోషన్స్ ఇప్పించాలని కోరుతూ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డిని అస్పెరెంట్స్ కోరారు. 31-7-2024 సీనియర్టీ లిస్ట్ డిస్ప్లే చేశారు. 2-8-2024 లో వేకెన్సీ లిస్ట్ డిస్ప్లే చేయడం జరిగింది అని,వెబ్ అప్షన్స్ ప్రారంభమవుతున్న సందర్భంలో అర్థంతరంగా నిలుపు దల చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిహెచ్ఎం ఆస్పిరెం ట్స్ నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని కలిసి జిహెచ్ఎం ప్రమోషన్స్ ఇప్పించాలని కోరారు.దింతో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి స్పందించి మే నెలలో ఇప్పించడానికి సుముఖత వ్యక్తం చేశారని అస్పెరెంట్ కృపాల్ సింగ్ తెలిపారు.అలాగే అడిష నల్ డైరెక్టర్ లింగయ్య ని కలిసి వెబ్ ఆప్షన్స్ వద్ద ఆగిపోయిన జిహెచ్ఎం ప్రమోషన్స్ ని ఇప్పించవ లసిందిగా కోరగా మే నెలలో ఇప్పించడానికి ప్రభుత్వ అనుమతి పొందుతామని ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి చెప్పడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం ఆస్పిరెంట్స్ అందరూ ఏకతాటిపై ఉండి వెబ్ ఆప్షన్స్ వచ్చేవరకు అన్ని జిల్లాల జిహెచ్ఎం ఆస్పిరెంట్స్ స్పందించవలసిం దిగా కోరుతున్నట్లు చెప్పారు..ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి జిహెచ్ఎం ఆస్పిరెంట్స్ జస్వంత్,కృపాల్ సింగ్,దిలీప్,శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రాథమిక విద్య దశలో ఏఐ బోధన ఎంతో మేలు

### మండల విద్యాధికారి విజయ్ కుమార్

జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : విద్యార్థులకు ప్రాథమిక విద్య దశలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) బోధన ఎంతో మేలు చేస్తుందని మండల వి ద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. గురువారం రోజున జన్నారం మండలకేంద్రంలోనిజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల జ న్నారం, ఇంధనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలలో మండల విద్యాధికారి విజయ్ కు మార్ ఏఐ ల్యాబ్ లను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య రంగంలో కృ తిమ మేధ కీలక పాత్ర పోషిస్తుందని విద్యార్థుల సామర్థ్యాలను పొంపొందించడానికి ఈ బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.ఇది వరకే మురిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ల్యాబ్ ను ప్రారంభించామని తెలిపారు.ఈ కా ర్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఇం చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. విజయకు మారి, టి. విజయకుమారి, ఉపాధ్యాయులు సుధా కర్, మణికంఠ ,జయరాని, విద్యార్థులు తదితరు లు వున్నారు.



## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల బోధన చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 27 (విజన్ ఆంధ్ర) : ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల బోధన చేయాలని, పిల్లలు ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడటం హర్షించదగిన విషయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టరేట్ సమావేశము హాలు నందు జరిగిన యంగ్ ఓరేటర్స్ క్లబ్, బోస్చ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యా కదంబం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో ఏర్పాటు చేసిన వై ఓ సి యంగ్ ఓటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధించడం జరిగిందని, ఇంగ్లీష్ కు సంబంధించి విద్యార్థులు ధారాళంగా ఇంగ్లీషు మాట్లాడడానికి ఉ పాధ్యాయులు వివిధ రకాల కృత్యాలు, యాక్టివిటీస్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించడం జరిగిందని, ఇంగ్లీష్ మాట్లాడడానికి ఉపాధ్యాయులు బోధన జరిపించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై ఓ సి చేస్తున్నటువంటి సేవలు కొనియాడారు. అదేవిధంగా వైఓసి క్లబ్ ద్వారా పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఇంగ్లీష్ పట్ల మరింత శ్రద్ధను చూపిస్తూ పిల్లలకు ఇంగ్లీషు భాష పట్ల ఆసక్తిని కలిగించేలా భోధించాలని సూచించారు. విద్యార్థులు మాతృభాషతో పాటు ఇంగ్లీష్ భాషను కూడా కచ్చితంగా నేర్చుకుని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నాటికను తిలకించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిణి రేణుక దేవి, వై ఓ సి సభ్యులు, డిఆర్పీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలనిధర్నా



ఖమ్మం మార్చ్ 27 (విజన్ ఆంధ్ర) ఖమ్మం జిల్లాలో పెండింగ్లో ఉన్న 16 వేల ఆసరా పెన్షన్ తక్షణమే మంజూరు చేయాలని బోదకాలు బాధితులను వికలాంగులుగా గుర్తించాలని,ఎన్నికల నాడు పెన్షన్లు పెంచుతానాన్ని ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలంటే డిమాండ్ చేస్తూ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ముందు ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ ధర్నాను ఉ ద్దేశించి మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఆవుల వెంకటేశ్వర్లు జి.రామయ్య ఆవుల అశోక్లి ప్రసంగిస్తూ ఆర్థికంగా సామాజికంగా గౌరవంగా బతికేందుకు చేయూతనిచ్చే ఆసరా పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం 15 నెలలుగా పెంచకపోగా ఉన్న వాటిని సుమారు రెండు లక్షలకు పైగా రద్దు చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెంచి ఇస్తామన్న పెన్షన్ కూడా ఇంతవరకు అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లాలో వివిధ రకాల పెన్షన్లు 16,000 మంది అన్ని అర్హతలు ఉండి ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారనీ బాధితులు ఎదురుచూస్తున్న ప్రభుత్వ స్పందించట్లేదని వారు విమర్శించారు. ఖమ్మం జిల్లాకు బలమైన ముగ్గురు మంత్రులు ఉండి ఏం ప్రయోజనం అని వారి ప్రశ్నించారు. బడ్జెట్లో నిధులు పెంచకపోగా చేయుటకు ఇవ్వాల్సిన నిధులను ఇతర రంగాలకి మార్చి ఈ బాధితులను అన్యాయం చేయటం ఏమిటని వారు ప్రశ్నించారు.ప్రభుత్వ చేయూతతో బతికే అల్పజీవులు పట్ల ప్రభుత్వం కనీసం మానవత్వం ప్రదర్శించట్లేదని వారు విమర్శించారు. ఖమ్మం జిల్లాలో తిరుమల పాలెం మండలం బోదకాలు బాధితుల సంఖ్య విపరీతంగా ఉ ంటుందని మీరు ఎలాంటి ఉపాధి కూడా హాజరు కాలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు వీరందరినీ వికలాంగులుగా గుర్తించి పెన్షన్ మంజూరు చేస్తామన్న హామీ గాలికి వదిలేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పంది ంచి రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల మంది ఖమ్మం జిల్లాలో 16 వేల మంది ఎదురుచూస్తున్న పెన్షనర్ దారులందరికి నూతన పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ స్పందించుకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు జి రామయ్య ఆవుల అశోక్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకుడు సిహెచ్ శిరోమణి శోభ కే శ్రీనివాస్ బల్లెపల్లి వెంకటేశ్వర్లు కే శ్రీనివాస్ సత్తార్ లెనిన్ వెంకటేష్ లక్ష్మణ్ లక్ష్మీనారాయణ చందు రామారావు జాస్మిన్ రమేష్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విజన్! పదేపదే ఎన్నికలు కాదు, సమగ్ర అభివృద్ధి లక్ష్యం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి




నిజామాబాద్ మార్చ్ 27 :( విజన్ ఆంధ్ర )నిజామాబాదు రూరల్ నియోజకవర్గం లో తిరుమల నర్సింగ్ కళాశాల గురువారం లో ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృష్టి కోణం భారతదేశం లో ఎకకాళికా ఎన్నికల సంస్కరణాల కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజన్ మేరకు ఒకే దేశం ఒకే ఎన్నిక" విధానం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి గట్టినడుగుగా నిలవనుంది. దేశవ్యాప్తంగా పదేపదే జరిగే ఎన్నికల వల్ల అభివృద్ధి కార్యక్రమాలు అడ్డంకులకు గురవుతుండటమే కాకుండా, ప్రజాధనం వృధాగా ఖర్చవుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఒకే సారి ఎన్నికల ద్వారా పాలనను మరింత సమర్థంగా మార్చే దిశగా బీజేపీ కట్టుబడి ఉంది.అని అన్నారు.ఈ విషయంలో ప్రజల మద్దతు కీలకం. ఒకే సమయంలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం వల్ల పాలనా వ్యవస్థలో సమన్వయం పెరుగుతుంది. అభివృద్ధి ప్రణాళికలు నిరంతరాయంగా అమలు చేయగలుగుతాం.దీనిపైన మన భారత దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది కాబ్బటి మొదటి మద్దతు మీ కళాశాల నుంచే కోరడం జరుగుతుందిబీజేపీ, ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ ప్రగతికి నిబద్ధతతో పని చేస్తోంది. "ఒకే దేశం %-% ఒకే ఎన్నిక" విధానాన్ని ప్రజలందరూ స్వాగతించి, దేశ భవిష్యత్తును మరింత బలంగా తీర్చిదిద్దేందుకు మద్దతుగా నిలవాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమం లో రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, మండల అధ్యక్షులు చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి,ఓబీసీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శంకర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఓం సింగ్,వన్ నేషన్ వన్ ఎలక్షన్ బీజేవైఎం ఇంచార్జి అమంద్ విజయ్ కృష్ణ,బీజేపీ సీనియర్ నాయకులు సురేష్, లక్ష్మణ్ చౌకి,నవీన్, సుదర్శన్, బాలన్న,విష్ణు, రత్నం పటేల్, బీజేపీ నాయకులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



సూర్యాపేట మార్చి 27:(విజన్ ఆంధ్ర)క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం 36 వార్డులో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్ ఆధ్వర్యంలో 120 నిరుపేద కుటుంబాలకు తోపా పంపిణీ చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పారుఖ్ ఈరోజు తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు తోపాను అందించడం సంతోషకరమైన కార్యక్రమం అని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి నేల మీదకు పంపించారని ముస్లింల ఈ నమ్మకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న,షఫీ ఉల్లా, జ్యోతి కరుణాకర్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్,నాయకులు డాక్టర్ రామ్మూర్తి,అరవింద్ రెడ్డి, యేటా ఉపేందర్, అబ్బాస్,మురళి, జావీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్,సమీర్, ఆసిఫ్, రెహమత్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి



టేక్మాల్ మార్చ్,27 విజన్ ఆంధ్ర అనుమానాస్పదస్థితిలో ఓ మహిళా మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన టేక్మాల్ లో గురువారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్లే ఈవిధంగా ఉ న్నాయి. టేక్మాల్ గ్రామానికి చెందిన చింత పోచమ్మ (40) అనే మహిళ బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కల్లు తాగటానికి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి బయలుదేరిందని, రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో నేను నాతోటి వాళ్లతో క్రీసి వెతుకుతుండగా రాత్రి8 గంటల ప్రాంతంలో నా తల్లి పోచమ్మ ఊరు చివర నగల పోలంలో విగత జీవిగా పడి ఉందని మృతురాలి కూతురు చింత జ్యోతిక ఫిర్యాదులో పెర్కోంది. తన తల్లి మృతిపై అనుమనంగా ఉ ందని ఈ సంఘటనపై సమాగ్ర విచారణ చేసి చర్య తీసుకోవాలని ఆ పిర్యాదులో పెర్కోన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## టిజి డబ్ల్యు డబ్ల్యు సి పోనకల్, జన్నారం ఉమ్మడి గ్రామాల నూతన కార్యవర్గం



జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : టిజి డబ్ల్యు డబ్ల్యు సి పోనకల్, జన్నారం ఉమ్మడి గ్రామాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఉమ్మడిగ్రామాలైన జన్నారం మండలంలోని జన్నారం, పొన్కల్ అక్క పెల్లి గూడెం గ్రామాలను ఐక్యం చేస్తూ గురువారం రోజున తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయా గ్రామల వ్యవస్థాపకులు ఎరుకల రాజుగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు మహ్మద్ అలీంలు తెలిపారు. గౌరవఅధ్యక్షులుగా గొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్, అధ్యక్షులుగా తాల్లపెల్లి రాజేష్, ఇంచార్జిగా హైమద్ పాషా, ఉపాధ్యక్షులు మహ్మద్ సమీర్, కట్ల కుంట గంగన్నలు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రేమ్ సాగ ర్, సింహారాజు శేఖర్, దుమల్ల లింగన్నలను ప్రధాన కార్యదర్శిగా బద్దపురం శివరామకృష్ణ, గట్ల చందూ, మణికంఠ ప్రచార కార్యదర్శిగా జునూగూరి లక్ష్మణ్, హబీబ్ ,కార్యదర్శి కలీమ్, కట్లకుంట సురేష్, రాస మల్ల అశోక్, కోశాధికారిగా మర్రిపెల్లి అంజయ్య, అ ధికార ప్రతినిధిగా కిరణ్ సింహరాజు, మేడిషెట్టి రవి కుమార్ సోషల్ మీడియా ఇన్చార్జిగా సాదిక్, గుం డారపు రాజేష్, ముఖ్య సలహదారులుగా బొయి ని శేఖర్, బట్టల రాకేష్ గౌడ్, బొంతల లక్ష్మణ్, సల హాదారులుగా జిలకర పోషన్న, బుర్రగడ్డ వెంకటేష్ సాదిక్ బాబా, కార్యవర్గ సభ్యులుగా ఉప్పు వేణు, కొండ గోపాల్, గుండా ప్రశాంత్, ముత్తంగి మహేశ్, షకీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం ఎన్నిక



ఖమ్మం , మార్చ్ 27 (విజన్ ఆంధ్ర )తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు గా తిరిగి బాగం హేమంతరావు ఎన్నిక య్యారు. నిజామా బాద్లో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంత రావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా మహా సభఎన్నుకుంది. నేలకొం డపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్బంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## బస్వాపూర్ గ్రామస్తులు పై అక్రమంగా అట్రాసిటీ కేసులు

**అక్రమ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులతో తమను ఇబ్బంది పెడుతున్నారంటూ బస్వాపూర్ బీసీ కులస్తుల ఆరోపణ గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బస్వాపూర్ గ్రామస్తులు**

నిజామాబాద్ మార్చ్ 27:( విజన్ ఆంధ్ర)బాల్కొండ మండలం బస్వాపూర్ గ్రామస్తులు గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి సాయి చైతన్యను కలిసి, తమపై అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి, గ్రామానికి చెందిన కొందరు దళితులు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా జరిగిన చిన్న గొడవను పెద్దదిగా చేసి తమపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై స్థానిక బాల్కొండ ఎస్సై కు ఫిర్యాదు చేయగా ఆయన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. దీంతో తాము విసుగు చెంది తమకు న్యాయం జరగాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు తమ ఆవేదనను వినతి పత్రం రూపంలో సమర్పించామని గ్రామస్తులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తమ ఫిర్యాదు పట్ల సానుకూలంగా స్పందించారని, సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేస్తామని తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు అరెస్టు

కుత్బుల్లాపూర్, మార్చి 27 (విజన్ ఆంధ్ర)బీ ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని బాచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. హెచ్ఎంటి హిల్స్, తులసి నగర్ కూకట్పల్లిలో నివాసముండే మహమ్మద్ నాజర్ వయస్సు (34),సం, లు, వృత్తి సోఫా రిపేర్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ వ్యాపారం సాగక ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు మహమ్మద్ నాజర్ దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నాడు. కెపిహెచ్బి, బాచుపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు ఇళ్లలో దొంగతనాలు చేసి పలుమార్లు జైలుకు వెళ్లాడు. అంతేకాకుండా 2013 లో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఓ మహిళను హత్య చేసిన కేసులో నిందితుడిగా జైలుకు కూడా వెళ్ళాడు. ఇతనిపై పిడి యాక్ట్ కూడా విధించారు. కెపిహెచ్బి పోలీసులు విధించిన కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చాడు. 2016లో నాగమ్మ అనే మహిళను వివాహం చేసుకున్నాడు. ఒక బిడ్డకు జన్మనిచ్చాడు. 2017లో కెపిహెచ్బి రమ్య గ్రౌండ్స్ సమీపంలో నౌషిన్ సోఫా, బెడ్ వర్క్ దుకాణాన్ని స్థాపించాడు. అనంతరం శోభారాణి అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. అప్పటికే ఆమెకు వివాహం జరిగి ఇద్దరు పిల్లలు




ఉన్నారు. దీని కారణంగా కుటుంబ సభ్యుల మధ్య కొన్ని కుటుంబ వివాదాలు తలెత్తాయి. దీంతో వ్యాపారంలో భారీ నష్టం వచ్చింది. కుటుంబ పోషణ భారం అయింది. దీంతో మళ్లీ దొంగతనాలు చేసి సులభంగా డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకున్నాడు. కాగా రెండవ భార్య అయిన శోభారాణి స్నేహితురాలు నిరీష అనే మహిళ ఇద్దరూ ఈవెంట్ ఆర్గనైజర్ గా పని చేశారు. నిరీష అనే మహిళ వద్ద అధిక బంగార వస్తువులు ఉన్నాయని శోభారాణి చెప్తుంటే విన్న మహమ్మద్ నాజర్ ఆ వస్తువులను దొంగలించాలని నిర్ణయించుకున్నాడు. నిరీష అనే మహిళ ఈవెంట్ కోసం వేరే ఊరు వెళ్లిందని తెలుసుకున్న మహమ్మద్ నాజర్ ఈనెల 22, 23 తేదీలలో మధ్య రాత్రి సమయంలో ఆమె ఇంటి వద్దకు వెళ్లి ప్రధాన ద్వారమును స్క్రూ డ్రైవర్ల ద్వారా తొలగించి అలమరలో ఉన్న 25 తులాల బంగారం, 15 వెండి ఆభరణాలు దొంగిలించి పారిపోయాడు. దీంతో ఇంటికి వచ్చిన నిరీష ఇంటి వద్ద తలుపులు తెరిచి ఉండడం, అలమరలో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండడం, బంగారం, వెండి, నగదు కనపడకపోవడంతో బాచుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదును సీరియస్ గా తీసుకున్న బాచుపల్లి పోలీసులు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ మార్గదర్శకత్వంలో కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్ పర్యవేక్షణలో బాచుపల్లి సీఐ ఉపేందర్ రావు, డిఐ యాదయ్య , క్రైమ్ సిబ్బంది రకరకాల సాంకేతిక ఆధారాలను పరిశీలించి నిందితుడిని ఈనెల26.3.2025 బుధవారం అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అతని వద్ద నుండి 25 తులాలు బంగారం, 15 వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వాటి విలువ సుమారు 20 లక్షల వరకు ఉంటుందని అన్నారు. ఈ కేసును చేదించిన పోలీస్ అధికారులకు బాలానగర్ జోన్ డిసిపి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారికి రివార్డులు అందజేస్తామని పేర్కొన్నారు.

## మహిళలు ఉద్యోగం చేసినపుడే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది - బలుసు మురళీ కృష్ణ




ఖమ్మం,, మార్చ్ 27 (విజన్ ఆంధ్ర )ఖమ్మం నగరంలో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వేదికగా టాటా ఎక్సెల్సి సౌజన్యంతో సమర్ధానం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు కొనసాగిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ధ్రువపత్రాలను అందచేసారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకులు సంతోష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా బలుసు మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే వృత్తి నైపుణ్యత శిక్షణ చాలా అవసరం అని కంప్యూటర్ శిక్షణతో విజయాలు సాధించవచ్చని అన్నారు . మహిళలు ఎలాంటి క్లిష్ట పరిస్థితులను అయినా ఎదుర్కోవాలి అంటే ఉద్యోగంతోనే అది సాధ్యమవుతుందన్నారు . ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలన్నారు . సమర్ధానం ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు బ్యాచ్ లు ముగించడం మహిళలకి ఉచిత శిక్షణతో చేయూతను అందించడం పట్ల నిర్వాహకులను విద్యార్థులను అభినందించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లింగనబోయిన సతీష్ , సమర్ధానం దివ్యంగుల సంస్థ ప్లేస్ మెంట్ ఆఫీసర్ వెంకట రమణ , విట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోడిరెక్క ఉమా శంకర్ , అవులూరి సౌమ్య మేనేజర్ కల్లెపు అఖిల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## ఇఫ్తార్ విందులతో ఆప్యాయత వెల్లివిరుస్తుంది

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ హబీబియా మస్జిద్ లో ఘనంగా ఇఫ్తార్మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు హాజరైన మైనార్టీ నేతలు, ప్రముఖులు, నాయకులు**



రంగారెడ్డి బ్యూరో, మర్చి 27(విజన్ ఆంధ్ర):షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ కాలనీ హబీబియా మస్జిద్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సర్వర్ పాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు హాజరయ్యారు. మసీదు వద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వ%శీ%, జ్యుమద్ ఖాన్, మహబూబ్, ముబారక్ అలీ ఖాన్,అసద్,, జాఫర్ ఖాన్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.సమాజంలో ఇఫ్తార్ విందులు స్నేహపూర్వక వాతావరణంతో పాటు ఐక్యత రాగాన్ని పెంపొందిస్తాయని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు..

## జిల్లా ఆసుపత్రి పరిశీలించిన కాయకల్ప బృందం సభ్యులు



గజ్వేల్, 27 మార్చి 2025 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గురువారం కాయకల్ప పీర్ అసెస్మెంట్ నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ ప్రభుత్వ దవాఖాన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం గజ్వేల్ దవాఖానను పరీక్షించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. కాయకల్ప సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, పద్మావతి, విజేత, పాతిమ, మేరీ సుష్మిత, మనోజ్ లు దవాఖానలోని వివిధ వార్డులు ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, స్వచ్ఛత నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో దవాఖాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. అనంతరం వారు ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జయ శ్రీ, ఆర్ఎంవో డాక్టర్ రాము, డ్యూటీ డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ ప్రతిమ, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూప రాణి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్, కాయకల్ప బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యునియన్ బ్యాంక్ ను ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్



వనపర్తి జిల్లా మార్చి 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో యునియన్ బ్యాంక్ నూతన బ్రాంచిని ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐ.డి.ఒ.సి లో యూనియన్ బ్యాంక్ నూతన బ్రాంచి ని శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి ప్రారంభించనున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే నేడొక ప్రకటనలో తెలిపారు. మార్చి 2వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి బ్రాంచ్ ను వర్చువల్ గా ప్రారంభించిన విషయం విదితమే. ఐడిఓసీ లోని రూమ్ నెంబర్ 1 లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంకు బ్రాంచి మేనేజర్ గా ఎస్. సతీష్ ఉంటారని, వివిధ జిల్లా కార్యాలయ సిబ్బంది తో పాటు సమీప కాలని ప్రజలు కొత్త ఖాతాలు తెరచి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జీరోటిల్లైజ్ మొక్కజొన్న సాగు శిక్షణ తరగతులు

మధిర ఆర్ సి, మార్చి 27 ( విజన్ ఆంధ్రా)చింతకాని మండలం బసవాపురం గ్రామంలో అఖిల భారత సమన్వయ పరిశోధనా సంస్థ సమగ్ర వ్యవసాయ పద్ధతుల విభాగం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ వారిచే యాసంగి వరికి బదులుగా ఆరుతడి ( జీరోటిల్లేజ్) పంటలను రైతులు ఎలా పండించాలనే విషయంపై రైతులకు అవగాహన సదస్సు చింతకాని మండలం బసవపురం గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేందర్ నగర్ హైదరాబాద్ నుండి డాక్టర్ సిహెచ్. ప్రగతి కుమారి పాల్గొని ఆరుతడి పంటలను వానాకాలం వరి పంట తరువాత మొక్కజొన్నను ఎలా పండించాలి అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా మొక్కజొన్నను ఎలా సేద్యం చేయాలి అను పలు అంశాల మీద శిక్షణ ఇవ్వడం జరిగింది తరువాత మధిర నియోజకవర్గ ఏ డి ఏ విజయ చందర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు, కూరగాయలు పంటల దిగుబడి ఎలా వస్తుంది ఎలా పండించాలి. పంటలపై వచ్చు సబ్సిడీలు పలు అంశాలపై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో మధిర అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రుక్మిణి దేవి మాట్లాడుతూ రైతులు అన్ని పంటలపై అవగాహన పెంచుకొని దశలవారీగా పంటకు కావలసిన పోష్టిక లోపాన్ని అరికట్టి పరిపుష్టిగా ఎరువులను



అందించి లాభ సాటి దిగుమతులు ఎలా పొందాలో తెలిపారు. మరియు మధిర అగ్రికల్చర్ పరిశోధన సంస్థ అధికారి భరత్ మాట్లాడుతూ పప్పు ధాన్యముల పంటల సేద్యం వాటి లాభాలు గురించి వివరించారు. మదిర అగ్రికల్చర్ పరిశోధన సంస్థ మరో అధికారి నాగ స్వాతి మాట్లాడుతూ రైతులకు విత్తనాల ద్వారా వచ్చే తెగుళ్లు, విత్తన శుద్ధి చేసే ప్రక్రియ, రెక్కల పురుగు నివారణ, పలు అంశాలపై అవగాహన కల్పించారు

## శ్రీ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 27 (విజన్ ఆంధ్ర )శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ లో దేవాలయ ఆవరణ లో నేడు జరిగిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో నోట్లు 7,03,011/-, కాయిన్స్ 63,418/- మొత్తం 7,66,429/- రూ. వచ్చినవిఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ , పిడి శెట్టి కనకయ్య, పూదరి రవీందర్ గౌడ్, . సదానందం, యాటపోలు శ్రీనివాస్, మాడి శెట్టి కుమారస్వామి, శ్రీ సరస్వతీ సేవా సమితి కొత్తకొండ సభ్యులు, శ్రీ రాజ రాజేశ్వర సేవా సమితి హనుమకొండ సభ్యులు ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య రాంబాబు అర్చకులు శ్రీకాంత్ రమేష్ సందీప్ శివకుమార్ శరత్చంద్ర శ్రావణ్ సిబ్బంది రవీందర్ నారాయణరావు శ్రీధర్ అనూష రాజు రాజేందర్ భిక్షపతి , భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ఉచిత వైద్య శిబిరాలు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం


మంచిర్యాల ప్రతినిధి మార్చి 27,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైశ్య భవన్ లో మెగా ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం ను నిర్వహించగా విశేష స్పందన లభించింది. హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సి ఆర్ హరీష్ ఆధ్వర్యంలో ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో 250 మంది రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. యశోద ఆసుపత్రికి చెందిన వైద్యులు హరీష్, చైతన్య, రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఫిజియోథెరపీ, ఎక్సరే తోపాటు అవసరమైన వారికి చికిత్సలు అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ సిరిపురం రాజేష్ మాట్లాడుతూ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అవసరమైన వైద్య సేవలను అందించడం



జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి సేవల అవసరం ఉన్న వాసవి క్లబ్ ముందుంటుందని పేర్కొన్నారు. పేదలకు వరం ఉచిత వైద్య శిబిరాలు అని అన్నారు.వైద్యులు డాక్టర్ సి.ఆర్ హరీష్ మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో చాలామందికి మోకాళ్ల నొప్పులు వస్తున్నాయని ఇలాంటి వారికి ప్రత్యేకమైన అత్యాధునిక చికిత్సతో నయం చేయడం జరుగుతుందని, యశోద ఆసుపత్రిలో మోకాళ్ళ ఆపరేషన్ల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో తక్కువ ఖర్చుతో అవసరమైన ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్థోపెటిక్ సమస్యలను చాలామంది ఎదుర్కొంటున్నారని, ఇలాంటి వారు కూడా వాసవి క్లబ్ లాంటి స్వచ్ఛమైన సంస్థ చేపట్టే శిబిరాల ద్వారా ఉచితంగా సేవలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో యశోద ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ పాలకుర్తి నవీన్ కుమార్, వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సేవ కుంకుముట్టి వెంకటేశ్వర్లు, వైస్ గవర్నర్ పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దొంతుల ముఖేష్, రీజియన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, జిల్లా క్యాబినెట్ అధికారి ఉత్తూరి రమేష్, జోన్ చైర్మన్ రావుల సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త సురేందర్, కార్యదర్శి చిలువేరు మహేష్, కోశాధికారి రాచకొండ సత్యనారాయణ తో పాటు వాసవి క్లబ్ నాయకులు, హైదరాబాద్ యశోద ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న జడ్జి

**- గోటితో వడ్లను ఒలిచి రామకోటి రామరాజుకు అందజేశారు**
**- రామకోటి రామరాజు కృషి అమోగమన్న జడ్జి ప్రియాంక**



గజ్వేల్, 27 మార్చి 2025 (విజన్ ఆంధ్ర) : భద్రాచల సీతారాముల కళ్యాణానికి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అందించే కోటి తలంబ్రాల దీక్షలో గురువారం నాడు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. ప్రియాంక గారు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు తన నివాసంలో అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం జడ్జి ప్రియాంక గారు మాట్లాడుతూ మొదటి సారిగా నేను ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. మనము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మన చేతులతో ఒలిచిన తలంబ్రాలు భద్రాచల సీతారాముల కళ్యాణానికి వెళ్లడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. బిజీగా ఉన్నా కూడా రామభక్తికి సమయం ఇచ్చినందుకు జడ్జి కీ రామకోటి సంస్థ ద్వారా సీతారాముల జ్ఞాపికను అందజేసి రామకకోటి రామరాజు సన్మానించారు.

## చింతగూడ గ్రామంలోని పలు దేవాలయాలలో చోరీ

జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : చింతగూడగ్రామంలోని లక్ష్మీదేవి, మహంకాళి అమ్మవారి దే వాలయాలలో దొంగలు పడ్డారు.జన్నారం మండ లంలోని చింతగూడ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి దేవాలయంలో అదేవిధంగా మహంకా ళి అమ్మవారి దేవాలయంలో బుధవారం రాత్రి దొం గలు పడ్డారు.శ్రీ లక్ష్మీ దేవి దేవాలయ ధర్మదాయశాఖ కార్యనిర్వాహణధికారి ముక్త రవి తెలిపిన వివ రాల గురువారం ఉదయం ఆలయ అర్చకులు లక్ష్మీదేవి అమ్మవారి దేవాలయానికి వెళ్లే సరికి దే వాలయ తాళాలు పగులగొట్టి వున్నాయని వెంటనే ఆయన గ్రామస్తులకు సమాచారం అందించడాని తెలిపారు. బుధవారం రాత్రి గుర్తు తెలియని దుం డగులు దేవాలయం తాళాలు పగుల గొట్టి అమ్మ వారికి వున్న మిశ్రమ వెండి 10 గ్రాముల ముక్కుపు డక అదేవిధంగా ప్రధాన రహదారిపై పక్కన వున్న మహంకాళి దేవాలయంలో రెండు మిశ్రమ వెండి కండ్లు, పది గ్రామాలు ముక్కుపుడకను దొంగిలించి నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా బస్టాండ్లో వున్న కిరణం దుకాణంలో( టెల)లో సైతం దొంగలు పడ్డారని ఈ దొంగతానలపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు

## సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**మాజీసర్పంచుల ఫోరం అధ్యక్షులు జాడి గంగాధర్**

జన్నారం, మార్చ్ 27 (విజన్ అంధ్ర) : సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని జన్నారం మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు జాడి గం గాధర్ అన్నారు. సర్పంచులకు వచ్చే పెండింగ్ బి ల్లులను వెంటనే రిలీజ్ చెయ్యాలని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని గురువా రం రోజున అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండ గా పలువురు సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్ళే సర్పంచులను పోలీసులతో అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అ న్నారు. ప్రభుత్వం స్పందించి సర్పంచ్ లకు వచ్చే బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని లేనియెడల రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్ప దని సర్పంచుల సంఘం తరుపున హెచ్చరిస్తున్నా మని అన్నారు .పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆయనతో పా టు సర్పంచ్ లు సంతోష్, రవి తదితరులు ఉన్నా రు.



# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

## జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 27 (విజన్ఆంధ్ర): రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని, తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటా రన్నారు.ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం, సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**
**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి సంఘాలకు చెల్లించేలా చర్యలు**
**కుట్టు కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**
**నవంబర్ వరకు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి**
**సెర్ప్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి**





నిజామాబాద్, మార్చి 27 (విజన్ ఆంధ్ర): సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సీఈఓ డి. దివ్య దేవరాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణ జరపని పక్షంలో, ఆ కేంద్రాలను ఐకెపి మహిళా సంఘాలకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుని, వాటిని స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని, దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు జరిగేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని, పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని తెలిపారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ లకు సూచించారు. మూడు నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి, స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ చార్జెస్ 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా నెలకొల్పబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటుకు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి సాయాగౌడ్, ఎల్డీఎం అశోక్ చౌహాన్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మెప్మా పిడి రాజేందర్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

## ఆధార్ బేస్డ్ అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలి



ఖమ్మం మార్చ్ 27 (విజన్ ఆంధ్ర): ఆధార్ బేస్డ్ అటెండెన్స్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్ , ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి కళావతి భాయ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ వన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వి కృష్ణారావు ప్రధాన కార్యదర్శి ఎన్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నిర్మల జ్యోతి, విజయ కుమారి, టీఎన్జీవో మధిర యూనిట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బలక్ష్మి, సభ్యులు పుణ్యవతి, రాజేశ్వరి, డెవిల్, శ్రీనివాస్, పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ధన్ పాల్ వ్యాఖ్యలకు స్పందించిన - ముఖ్యమంత్రి

### అసెంబ్లీ సాక్షిగా సిట్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించిన సీఎం...

### ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ధన్ పాల్....



నిజామాబాద్,మార్చ్ 27 (విజన్ ఆంధ్ర): అసెంబ్లీలో సోమవారం జరిగిన సమావేశంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ మధ్యకాలంలో తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా జరుగుతున్నాయి అని లేవనెత్తారు.అనేకమంది మధ్యతరగతి యు వత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబి లో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని,యువత ఈ బెట్టింగ్ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా,మానసికం గా క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారని దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమే యంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తు న్నా కథనాలపై విచారణ జరపాలని ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకోవడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకో వాలని అన్నారు.గతంలో డ్రగ్స్ కేసు నిరుకార్చిన ట్టు కాకుండా ఈ బెట్టింగ్ మాఫియా పై పూర్తి స్థాయి విచారణ జరపాలని,దోషులు ఎంతటి వారినైనా ఉపేక్షిచకుండా చర్యలు తీసుకొవాలని అసెంబ్లీలో డిమాండ్ చేశారు.దింతో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ లేవనేత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు.రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీ లో సిట్ వేసి విచారణకు ఆదేశించడం జరిగింది అని ఎమ్మెల్యే ధన్ పాల్ తెలిపారు.బెట్టింగ్ యాప్ ల నుండి యువతను రక్షించాలని,బెట్టింగ్ యాప్ ఓనర్లపై చర్యలు తీసుకోవాలన్నా డిమాండ్ కు స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్ ఏర్పా టు చేసి విచారణకు ఆదేశించడం పట్ల ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## నేత్రపర్వంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జాతర వేడుకలు

### - తండుపతండాలుగా తరలివచ్చిన భక్తజనం






ఆలేరు, మార్చ్ 27 (విజన్ ఆంధ్ర) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవి ఆలయంలో జాతర అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ జాతరకు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామంలో కొలువైన ఎల్లమ్మ దేవి ఎంతో విశిష్టత కలిగి భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పిలవబడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనడానికి ఉదయం నుండే భక్తులు ఆలయానికి తండోపతండాలుగా తరలివచ్చి బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు కుంకుమార్చన తీర్థ ప్రసాద వితరణతో పాటు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా భక్తులు అమ్మవారికి ఇష్టమైన బోనాలు, జంతు బలులతో నైవేద్యం సమర్పించి ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం లోని ఈ విగ్రహం అత్యంత మహిమగలదని, అమ్మవారికి నియమనిష్టలతో పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తుల మనోభీష్టాలు నెరవేరుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ బోనాల సందర్భంగా ఆలయ ఆవరణలో డప్పు చప్పుల మధ్య డిజె సాంగ్స్ ఆటపాటలు, కోలాటాలతో భక్తుల నృత్యాలతో సందడి వాతావరణం నెలకొంది. ఈ వేడుకలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో చక్కిళ్ళ అరుణ, చెక్కిళ్ల జ్యోతి, సిహెచ్ మంగమ్మ, సిహెచ్ రామనరసమ్మ, బి విజయ, బి బాలమణి, సిహెచ్ రేణుక, సిహెచ్ లక్ష్మి, సిహెచ్ ఉపేంద్ర, సిహెచ్ గౌరమ్మ, ప్రియాంక, బి గిరిజ, ఎన్ సుమతి, ఎన్ స్వప్న, ఎన్ వెంకటమ్మ, ఎం లావణ్య, కే సులోచన, కే బాలమని, సిహెచ్ అలివేలు, సిహెచ్ ఊర్మిళ, సిహెచ్ మన్నెమ్మ, సిహెచ్ అలివేలు, సిహెచ్ సబితా, ఎస్ శ్రీలత, ఎస్ మనీషా, సిహెచ్ శ్రీలత, బి మంజుల తదితరులు పాల్గొన్నారు.





## హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 27 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం రెడ్ క్రాస్ భవనంలో సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ ను రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి సత్కరించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ ను శాలువా, షీల్డ్ తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ. వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి, డాక్టర్ హెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణా రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి మాన్యువల్ స్కావెంజింగ్ కమిటీ సమావేశం

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : మాన్యువల్ స్కావెంజర్స్ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటిస్తూ పారదర్శకంగా, గోప్యతకు తావు లేకుండా సర్వే నిర్వహించి రిపోర్టు తయారు చేయాలని, ప్రజలకు అవగహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాన్యువల్ స్కావెంజింగ్ పై సర్వే చేయుటకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం " నమస్తే స్కిమ్ " / " నమస్తే పోర్టల్" ద్వారా దేశం మొత్తం మాన్యువల్ స్కావెంజింగ్ ఇంకా ఎక్కడైన జరుగుతుందా అని తెలుసుకొనుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో సర్వే కమిటి లను ఏర్పాటు కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మెంబర్ సెక్రటరీ గా,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,మున్సిపల్ కమిషనర్ లు,జిల్లా పంచాయతీ అధికారి,రైల్వే స్టేషన్ మాస్టర్ సభ్యులుగా సిఐటియు స్టేట్ లీడర్ కమ్యూనిటీ ప్రతినిధి గా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యువల్ స్కావెంజింగ్ ఉందా తెలుసుకొనుటకు పంచాయతీ అధికారి,మున్సిపల్ కమిషనర్ లు సర్వే నిర్వహించి నమస్తే స్కిమ్,నమస్తే పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సర్వే చేయుట కొరకు ఎన్యూమరేటర్స్ (Enumerators) ను ఎంచుకొని వారికి సర్వే పైన అలాగే MS APP పై శిక్షణ నిర్వహించాలని అన్నారు. ఈ సర్వేని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, మెంబర్ సెక్రటరీ,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్,సభ్యులు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి, సిఐటియు నాయకులు వెంకటేశ్ మున్సిపల్ కమిషనర్ లు (మహబూబ్ నగర్, భూత్పూర్, జడ్చర్ల మరియు దేవరకద్ర ) లు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**ట్రాఫిక్ వల్ల మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై ప్రత్యేక దృష్టి :: డా.జి.జానకి షర్మిల ఐపిఎస్**




నిర్మల్ మార్చ్ 26 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): ఇటీవల జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం ట్రాఫిక్ నియత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది. రాత్రి వేళల్లో హోటళ్లలో , దాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే మంగళ వారం రోజు రాత్రి డాబాలాపై ఆకస్మిక తనిఖి నిర్వహించటం జరిగింది. అదేవిధంగా ఈ రోజు రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో నిర్మల్ రూరల్ మండల్ గ్రామం రాణాపూర్ లో రిలయన్స్ పెట్రోల్ బంకు దగ్గర మరియు గ్రామంలోని రోడ్డుపై గల హోటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినారు. అదే చందు వద్ద రూపాయలు 73187 విలువగల 104 లీటర్ల మందు బాటిళ్లు సీజ్ చేసి కేసు చేయటం జరిగింది

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.